## వేపులపర్తి సబ్‌స్టేషన్‌వద్ద పడమటి కోడిపల్లి రైతులు ధర్నా,వంటవార్పు


ధర్నా చేస్తున్న రైతులు

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 16 ప్రభాత వార్త, : విధ్యుత్ సమస్యలు పరిష్కరించాలని పడమటి కోడిపల్లి,పొబ్బర్లపల్లి రైతులు ధర్నా నిర్వహించారు. గత వారం రోజులుగా వ్యవసాయ విధ్యుత్ రైతుల పోలాలకు ఇచ్చే కరెంట్ కోతలతో ఎప్పుడు ఇస్తాడో తెలికుండా రోజుకు రెండు మూడు గంటలే విధ్యుత్ ఇచ్చి సరిపెడుతున్నారని రైతులు మండిపడ్డారు తాము వేసిన పంటలకు నీరు సరిగా అందకా వేలకు వేలు పెట్టుబడులు పెట్టి రైతులు పంటలు సాగుచేస్తుంటే రైతులకు ఇవ్వవల్సిన కరెంట్ ఇవ్వకుండా తమ పంటలు ఎండిపోతున్నాయని మండిపడ్డారు రైతులకు నాణ్యమైన విధ్యుత్ అందిస్తామని చెప్తున్న అధికారులు విధ్యుత్ కోతలు లేకుండా చడాలని అన్నారు.సబ్‌స్టేషన్ వద్ద వంటవార్పు నిర్వహించారు ఇప్పటికైనా విధ్యుత్ సకాలంలో అందించకుంటే రైతులు మరింత నష్టపోతారని న్నారు

## చెలిమేల్లిలో జగనన్న శాశ్వత భూ-హక్కు భూ-రక్ష ప్రారంభోత్సవం

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 16 ప్రభాతవార్త,
చెలిమేల్లిలో జగనన్న శాశ్వత భూ-హక్కు భూ-రక్ష కార క్రమంను గురువారం 11 గంటలకు ప్రారంభోత్సవం కార్యక్రమంకు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గని కార్యక్రమంను విజవంతం చేయాలని తహశీల్దార్ బాలకిషన్ పత్రికా ప్రకటనలో తెలిపారు.గ్రామస్థాయిలో ప్రజలు తమకున్న పొలాలను హద్దులు చపి వారి భూమిని దగ్గరుండి గుర్తించుకొని శాశ్వతంగా భూ సమస్యలు లేకుండా చసుకోవాలని తెలిపారు

## ఘనంగా అటల్ బిహారివాజ్‌పేయి వర్ధంతి వేడుకలు


వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

లేపాక్షి, ఆగస్టు 16 ప్రభాతవార్త : మండల కేంద్రమైన లేపాక్షిలో భారతీయ జనతాపార్టీ వ్యవస్థాపకులు, మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి వర్ధంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు బద్రి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ వాజ్‌పేయి భారతీయ జనతాపార్టీ వ్యవస్థాపకునిగా ఉన్నతమైన స్థానానికి ఎదిగారన్నారు. ప్రధానమంత్రిగా ఆయన భారతదేశ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నీరగంట అంజి, యువమోర్చా అధ్యక్షులు రాజు, కోడిపల్లి ఇన్‌చార్జ్ నాగరాజు, బిజెవైఎం ఈశ్వర్‌ప్రసాద్, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిలోకి చేరిన మైనార్టీ యువకులు


వైసిపిలో చేరిన మైనార్టీలు

**లేపాక్షి, ఆగస్టు 16 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుల, మతాలకు అతీతంగా అందచేస్తున్న సంక్షేమ పథకాలు, మైనార్టీలకు ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తించి హిందూపురం వైసిపి కార్యాలయంలో మంగళవారం రాత్రి లేపాక్షి మైనార్టీ సెల్ యూత్ లీడర్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో లేపాక్షి మండలానికి చెందిన 60 మంది మైనార్టీ యువకులు దీపిక సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా వుంటానని పార్టీ గెలుపు కోసం అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, వైస్‌ఎంపిపి అంజనరెడ్డి, సర్పంచు ఆదినారాయణ, సీనియర్ నాయకులు నాయనపల్లి తిప్పన్న, లేపాక్షి సయ్యద్‌నిషార్, నాగేపల్లి శంకర్‌రెడ్డి, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, కోడిపల్లి లక్ష్మీనారాయణరెడ్డి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ క్రాప్ బుకింగ్, పంటకోత ప్రయోగంపై శిక్షణ


ఈ క్రాప్ బుకింగ్‌పై శిక్షణ ఇస్తున్న వ్యవసాయాధికారి

లేపాక్షి, ఆగస్టు 16 ప్రభాతవార్త : మండల వ్యవసాయ కార్యాలయంలో బుధవారం ఈ పంట నమోదు, పంటకోత ప్రయోగంపై విఆర్‌ఒలు, ఎఇఒ, ఆర్‌బికె సిబ్బందికి మండల వ్యవసాయాధికారి శ్రీలత, ఎఎస్‌ఒ వల్లినత్ శిక్షణ ఇచ్చారు. రెవెన్యూ, అగ్రికల్చర్ శాఖలు జాయింట్‌గా ఈ క్రాప్ బుకింగ్ చేయాలన్నారు. పకడ్బంధీగా, పారదర్శకంగా ఈ క్రాప్ బుకింగ్, పంటకోత ప్రయోగాలు నిర్వహించాలని ఆమె సూచించారు.

## పి.కొత్తపల్లి బిసి కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం


సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

లేపాక్షి, ఆగస్టు 16 ప్రభాతవార్త : మండలంలోని పి.కొత్తపల్లి బిసి కాలనీలో బుధవారం సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. కోడిపల్లి పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గతంలోనిర్వహించారు. ఈకార్యక్రమంలో కొత్తపల్లి బిసి కాలనీవాసులు సిమెంట్‌రోడ్డు మంజూరు చేయాలని అధికారులకు విన్నవించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద సిమెంట్ రోడ్డు మంజూరు చేసింది. ఆ రహదారి నిర్మాణపు పనులను బుధవారం ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో వైకాపా మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, సర్పంచు మంజునాథ్, ఎస్ఎస్ శ్రీనివాసరెడ్డి, శంకర్‌రెడ్డి, గంగాధర్, కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు జయప్ప, నాగభూషణం, కోడిపల్లి అశ్వర్థ, తదితరులు పాల్గొన్నారు.

## 25న మంత్రి పెద్దిరెడ్డి రాక

**హిందూపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త :** రాయలసీమ వైసిపి కో ఆర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ నెల 25వతేదీన హిందూపురం రానున్నారు. ఆ పార్టీ నియోజకవర్గం నూతన ఇన్‌చార్జ్ టిఎన్ దీపికావేణు కార్యాలయంను మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించేందుకు పార్టీ క్యాడర్ భారీగా ఏర్పాట్లు చేస్తోంది.

## 21న రానున్న బాలయ్య

హిందూపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త
స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఈ నెల 21 నుండి 23వతేదీ వరకు హిందూపురంలో పర్యటనకు రానున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. 21, 22 తేదీల్లో చిలమత్తూరు మండలంలో పంచాయతీల వారిగా అక్కడే టిడిపి క్యాడర్‌తో సమీక్షలు, 23న శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన, కస్తూరిబా పాఠశాలకు హెరిటేజ్ సాయంతో కంప్యూటర్ల వితరణ కార్యక్రమం వుంటుందని తెలిపారు.

## వికలాంగునికి వీల్‌చైర్ వితరణ


వికలాంగునికి వీల్‌చైర్ అందచేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త : హిందూపురం పట్టణంలోని లక్ష్మీపురంకు చెందిన బాలాజీ అనే వికలాంగునికి సహస్ర ప్రణామం ఆశ్రమ నిర్వాహకులు ఆదిత్య, రచయిత శివకుమార్, చంద్రాయుడు, నరసింహులు కలిసి వీల్‌చైర్‌తో పాటు కుర్చీని అందచేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ బాలాజీ గతంలో రైల్వేస్టేషన్‌లో తినుబండారాలు అమ్ముతూ జీవనం సాగించేవాడని, అయితే ప్రమాదవశాత్తు రైలు కిందపడి తన చేయి కాలు కోల్పోవడం జరిగిందన్నారు. వికలాంగుని కుటుంబం పూటగడవని స్థితిలో వుందని ప్రభుత్వం స్పందించి పెన్షన్ మంజూరు చేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## ఇంటింటా ప్రచారంలో వైసిపి నాయకులు


ప్రచారం నిర్వహిస్తున్న వేణురెడ్డి, తదితరులు

హిందూపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త : హిందూపురం రూరల్ చలివెందుల పంచాయతీ సర్పంచు స్థానానికి ఉప ఎన్నిక సందర్భంగా బుధవారం వైకాపా నాయకులు వేణురెడ్డి, తదితరులు వైకాపా అభ్యర్థి ఉపేంద్రరెడ్డికి మద్దతుగా రాచపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు ఇంటింటికి వెళ్లి వైకాపా మద్దతుదారుడైన ఉపేంద్రరెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్‌కు ఉత్తమ అవార్డు రావడంతో అభినందనలు


మంత్రి చేతులు మీదుగా అవార్డు అందుకుంటున్న జూనియర్ అసిస్టెంట్

బెలుగుప్ప, ఆగస్టు 16 ప్రభాతవార్త : మండల కేంద్రంలో తహశీల్దారు కార్యాలయంలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ బి.గౌతమ్‌కు ఉత్తమ అవార్డు రావడం వల్ల తహశీల్దారు కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగస్తులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ.. జూనియర్ అసిస్టెంట్‌గా నేను సేవలు అందించడం వల్ల నా సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయడం ఎంతో సంతోషకరమన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిచేతులు మీదుగా ప్రసంశా పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. అనంతరంకార్యాలయ సిబ్బందినికూడా జూనియర్‌అసిస్టెంట్‌ను సన్మానించారు.

## 13 మంది బైండోవర్


బైండోవర్ చేస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్, ఆగస్టు 16 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఉప్పరహాళ్ గ్రామానికి చెందిన 13 మందిని బుధవారం తహశీల్దారు శ్రీనివాసులు వద్ద కానిస్టేబుల్ నాగరాజు బైండోవర్ చేశారు. తహశీల్దారు మాట్లాడుతూ.. గత వారం రోజుల క్రితం ఉప్పరహాల్ గ్రామంలో జరిగిన ఇరువర్గాల వారు ఘర్షణపడి శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా సొంత పూచీకత్తుపై బైండోవర్ చేసిందని తెలిపారు. బైండోవర్ అయిన వారు గ్రామలో ఎలాంటి గొడవలు పడకూడదని, వారిని ఆదేశించారు. బైండోవర్ అయిన వారిలో ఒక మహిళతోపాటు 12 మంది మగవారు ఉన్నట్లు వారు తెలపారు.

## మహాశక్తి మహిళలకు ఒక వరం


ప్రచారంనిర్వహిస్తున్న దృశ్యం

**బొమ్మనహాళ్, ఆగస్టు 16 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన మహాశక్తి పథకం మహిళలకు ఒకవరం వంటిదని తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు బండి భారతి, ప్రశాంతి, సుశీలమ్మలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో తెలుగు మహిళలతో కలసి మహాశక్తి పథకంపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి మహిళకు నెలకు 1500 ఆర్థిక సాయం అందుతుందన్నారు. దానితోపాటు ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం పొందవచ్చన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. ఈ పథకాలతో వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లుపరిగెడుతున్నాయని, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు తెలుగు రైతు రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు కేశవరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ బలరామిరెడ్డి, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు యరగుంట్ల వెంకటేషులు, మహిళా నాయకులు సునీత, సావిత్రి, బళ్లారి జ్యోతి, లత, శ్యామలదేవి, టిడిపి నాయకులు అప్పారావు, పయ్యావుల అనీల్, నవీన్, సైకిల్‌షాపు హనుమంతు, ప్రభు, మాజీ సర్పంచులు బెల్లి హనుమంతరెడ్డి, కేశవ, గాలి బసప్ప, మున్నా, కుమార్ పాల్గొన్నారు.

## ఓట్ల తొలగింపులో తప్పు చేసిన ఏ అధికారి తప్పించుకోలేరు

-ఒక ప్రకటనలో టీడీపీ ఉరవకొండ నాయకులు

ఉరవకొండ, ఆగస్టు 16 ప్రభాతవార్త :
కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడి ఓట్ల తొలగింపులో తప్పు చేసిన ఏ అధికారి కూడా ఎన్నికల సంఘం చర్యల నుండి తప్పించుకోలేరని టీడీపీ ఉరవకొండ మండల అధ్యక్షులు ఎస్.విజయభాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు రేగటి నాగరాజు, మండల కార్యదర్శి మోపిడి గోవిందు అన్నారు. బుధవారం వారు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఉరవకొండ నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి ఓటర్ల తొలగింపు విషయంలో అడ్డంగా దొరికిపోయి సస్పెండ్ అయిన అధికారులను కాపాడుకోవడం కోసం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి బుధవారం రాష్ట్ర సచివాలయంలో చీఫ్ సెక్రెటరీతో మంతనాలు జరుపుతున్నారన్నారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా తప్పు చేసిన వారు తప్పించుకోలేరని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జగనన్న గోరుముద్దను పరిశీలించిన ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి


జగనన్న గోరు ముద్దను పరిశీలిస్తున్న ఎంపిపి

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 16 ప్రభాతవార్త, : మండలంలోని బుడిమేపల్లి పాఠశాలలో జగనన్న గోరుముద్దను ఎంపిపి కంభం చంద్రశేఖర్ రెడ్డి బుధవారం పరిశీలించారు.మండల కన్వినర్ బసవరాజుతో కలిసి బుడిమేపల్లిలోని పాఠశాలలోని విధ్యార్తులకు జగనన్న గోరుముద్దను పరిశించి భోజనంలోని నాణ్యతను తానుతిని విధ్యార్థులకు అందుతున్న గోరుముద్దను విధ్యార్థులకు కడుపునిండాపెట్టాలని సూచించారు.మెనూ ప్రకారం విధ్యార్థులకు భోజనంఅందుతుందా అని విధ్యార్థులను అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విధ్యార్థులకు అన్ని సౌకర్యాలు అందిస్తుందని విధ్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాలబండ్ల చంద్రశేఖర్,ఇస్మాయిల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రాప్ బుకింగ్ నిర్వహణను పరిశీలించిన వ్యవసాయ అధికారి


క్రాప్ బుకింగ్ చేపడుతున్న వ్యవసాయ అధికారి

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త : మండలంలోని మేడాపురం గ్రామంలో జరుగుతున్న క్రాప్ బుకింగ్ నిర్వహణను బుధవారం మండల వ్యవసాయ అధికారి ఉదయ్‌కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఎ రుక్సానా, ఎంపీఈఓ మహిత మేడాపురం గ్రామ పొలాల్లో పంట సాగు చేసిన రైతుల నుంచి పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్, బ్యాంకు ఖాతా, వన్‌బి, తీసుకుని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సాగు రైతు పొలంలో రైతుతో ఫోటో తీసుకుని క్రాప్ బుకింగ్ చేపట్టడం జరిగింది. బుధవారం ఏఓ ఉదయ్‌కుమార్ మేడాపురంకు వచ్చి క్రాప్ బుకింగ్ తీరును పరిశీలించారు. పంట సాగు చేసిన రైతులకు మాత్రమే క్రాప్ బుకింగ్ చేసుకోవాలని క్రాప్ బుకింగ్ సమయంలో ఎలాంటి ఒత్తిళ్లకు తలవంచకుండా తప్పులు జరగకుండా జాగ్రత్త పడాలని ఆయన వ్యవసాయ సిబ్బందికి సూచించారు. పంట సాగు చేసి అర్హులైన ప్రతి ఒక్క రైతుకి ప్రభుత్వం నుంచి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏఓ రైతులకు తెలియజేశారు.

## ఇంటర్‌లో టాపర్లకు నగదు పురస్కారాలు పంపిణీ

-నలుగురు విద్యార్థినులకు భీమ గ్రూప్ ఆఫ్ మెరిట్ అవార్డులు


జిల్లా టాపర్ కె.దేవికి భీమ గ్రూప్ ఆఫ్ మెరిట్ అవార్డు అందిస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఆగస్టు 16 ప్రభాతవార్త : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో టాపర్లుగా నిలిచిన నలుగురు విద్యార్థినులు భీమ గ్రూప్ ఆఫ్ మెరిట్ అవార్డులు అందుకున్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మధ్యాన్నం భీమా గ్రూప్ ఆఫ్ మెరిట్ అవార్డుల సంస్థ నిర్వాహకులు, ప్రభుత్వ జూనియర్‌లో కళాశాల ఆంగ్ల అధ్యాపకులుగా పనిచేస్తున్న డా॥కె.జె.సిద్దేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.మమత అధ్యక్షత వహించగా హిందూపురం ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు మురళీమోహన్, లక్ష్మికాంతరెడ్డి, కొత్తచెరువు, బెలుగుప్ప జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు చంద్రమౌళి, షాషావలి, జూనియర్ లెక్చర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఫయాజ్‌బాషా, కళాశాల పూర్వ విద్యార్థి వెంకటస్వామి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉరవకొండ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన బైపీసీ ఇంగ్లీష్ మీడియంలో 975 మార్కులు సాధించిన కురువ దేవి, ఎంపీసీలో 972 మార్కులు సాధించిన ధర్మవరంకు చెందిన నీరుగంటి లత, సీఈసీలో 962 మార్కులు సాధించిన హిందూపురంకు చెందిన ఎస్.షాజియ, హెచ్ఈసీ జనరల్‌లో 904 మార్కులు సాధించిన కొత్తచెరువుకు చెందిన సుష్మ విమల్ ఒక్కొక్కరికి 5,000 రూపాయల చొప్పున సంస్థ నిర్వాహకులు డా॥కె.జె.సిద్దేశ్వరప్రసాద్ నగదు పురస్కారాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పెద్దమ్మ బి.భీమన్న పేరు మీద గత 12 సంవత్సరాలుగా ఇంటర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకొంటూ జిల్లా టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందిస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మెమోంటోలు అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులు, ఖాధర్‌ఖాన్, పద్మావతి, అనితమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సొసైటీకు కేటాయించిన పబ్లిక్ పర్పస్ స్థలం అమ్ముకోవడంపై విచారణ జరపండి

-చేనేత జౌళీశాఖ ఏడీ ఎస్.అప్పాజీకు విన్నవించిన మేజర్ పంచాయతీ వార్డు సభ్యులు


చేనేత జౌళీశాఖ ఏడీ ఎస్.అప్పాజీకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, ఆగస్టు 16 ప్రభాతవార్త :** పట్టణంలోని ఆంధ్ర హ్యాండ్‌లూమ్ సొసైటీకు మేజర్ పంచాయతీ పాలకవర్గం కేటాయించిన 13 సెంట్ల విలువైన స్థలాన్ని అమ్ముకొని సొమ్ము చేసుకోవడంపై సమగ్ర విచారణ జరుపాలని మేజర్ గ్రామ పంచాయతీ 9, 11వ వార్డు సభ్యులు చేజాల ప్రభాకర్, యం.రామాంజినేయులు, వైసీపీ నాయకులు ఎ.జిలాన్ బాషా, టీడీపీ నాయకుడు బి.గోపాల్ కోరారు. జిల్లా కేంద్రం అనంతపురంలో బుధవారం వారు చేనేత జౌళీశాఖ జిల్లా సహాయ సంచాలకులు ఎస్.అప్పాజీకు ఈ మేరకు సమగ్ర వివరాలతో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ 2005లో అప్పటి పాలకవర్గం ఆంధ్ర హ్యాండ్‌లూమ్ సొసైటీకు చేనేత కార్మికుల ఉపయోగార్థం సర్వే నంబర్ 530-పిలో 13 సెంట్ల స్థలాన్ని కేటాయించిందన్నారు. అయితే సదరు విలువైన స్థలాన్ని చేనేతల కోసం వినియోగించకుండా ఎల్‌పీ నంబర్ 44/1994గా మార్చుకొని కొత్త శ్రీనివాసులు తన సొంత ఆస్థి మాదిరిగా మరొకరికి రిజిష్టర్ చేయించుకొని అమ్ముకోవడం జరిగిందన్నారు. ఈ విషయమై పూర్తీ విచారణ జరిపించి పంచాయతీ చేనేతల కోసం ఇచ్చిన పబ్లిక్ పర్పస్ స్థలం విక్రయించుకున్న వారిపై చర్యలు తీసుకొని పంచాయతీ ఆస్థిని కాపాడాలని కోరినట్లు వివరించారు.

## స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారు చేయండి

-డిఆర్‌ఓ కొండయ్య


సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌ఓ కొండయ్య

**పుట్టపర్తిరూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త :**
శ్రీసత్యసాయి జిల్లాలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను తయారు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి పి.కొండయ్య రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. బుధవారం సాయంత్రం డిఆర్‌ఓ ఛాంబర్ నందు ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమంపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ ఈ నెల 21వ తేది వరకు జరుగుతుందన్నారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితాను పరిశీలించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాల వారిగా కొత్తగా నమోదైనవారు, మార్పులు, చేర్పులు, తొలగింపుల జాబితా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనవసరమైన ఫిర్యాదులు రాకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో అన్ని జాబితాలను పారదర్శకంగా అందరికీ పంపిణీ చేశామన్నారు. ఆ జాబితాలను పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు. ఇంకా ఏమైనా ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై వారి అభిప్రాయాలు, సలహాలు, సూచనలు కూడా తెలియజేయాలన్నారు. నూటికి నూరు శాతం స్వచ్ఛమై ఓటర్ల జాబితా తయారు చేయడమే ఎన్నికల సంఘం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. పుట్టపర్తి పట్టణంలో చిత్రావతి నది రోడ్డు, గోకులం ఇళ్ళకు సంబంధించి బిఎల్‌ఓలు ఇంటింటి సర్వేను ఖచ్చితంగా 100% పూర్తి చేయడం జరుగుతుందని రాజకీయా పార్టీల ప్రతినిధులు తెలిపారు. మార్పులు చేర్పులకు సంబందించి ఫారం -8 దరఖాస్తులు సంబంధిత బిఎల్‌ఓల వద్ద ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని డిఆర్‌ఓ సూచించారు. వివిధ రాజకీయ పార్టీలు ఖచ్చితంగా సంబందిత బిఎల్ఎలను నియమించుకోవాలన్నారు. బిఎల్ఎలు డోర్‌టుడోర్ సర్వే ఎలా జరుగుతుందో పరిశీలించాలన్నారు. గురువారం ప్రత్యేకంగా జిల్లాలోని ఆయా నియోజకవర్గాల ఎన్నికల అధికారులు, సహ ఎన్నికల అధికారులతో ఓటర్ల జాబితా సంక్షిప్తంపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే 70% ఇంటింటా ఓటర్ సర్వే కార్యక్రమం జరుగుతూ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, ఇండియన్ నేషన్ కాంగ్రెస్‌పఆర్టీ ప్రతినిధిం ఎం.మనోహర్ నాయుడు, బిఎస్‌పి ప్రతినిధి రాయుడు, సిపిఐ ప్రతినిధి డి.ఆంజనేయులు, సిపిఎం ప్రతినిధి గంగాధర్, వైఎస్ఆర్‌సిపి ప్రతినిధి రంగారెడ్డి, జనసేన ప్రతినిధి అబ్దుల్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్లు మైనుద్దీన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ గ్రిగ్స్ పోటీలు నిర్వహించండి

-డిఇఓను కోరిన పిడిలు


డిఇఓకు వినతిపత్రం సమర్పిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు

**కొత్తచెరువు, ఆగస్టు 16, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు జోనల్ గ్రిగ్స్ పోటీలు నిర్వహించాలని వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు శివకుమార్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ తదితరులు బుధవారం డిఇఓ మీనాక్షికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దాదాపు మూడు సంవత్సరాలకుపైగా ఉమ్మడి జిల్లాలో జోనల్ గ్రిగ్స్ పోటీలు ఎక్కడా నిర్వహించలేదని, ఇప్పుడు ప్రభుత్వం జోనల్ గ్రిగ్స్ పోటీలు నిర్వహించడానికి అనుమతులు జారీ చేయడంతో సత్యసాయి జిల్లాలో దాదాపు 200 మందికిపైగా వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారని డిఇఓకు తెలియజేశారు. 2023-24 విద్యాసంవ్సరానికి జోనల్ గ్రిగ్స్ పోటీలు నిర్వహించుకోవడానికి మే 21వ తేదిరాస్రట ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, డిసెంబర్ 23వ తేదీలోగా గ్రిగ్స్ పోటీలు సెంట్రల్ జోన్ గ్రిగ్స్ పోటీలు నిర్వహించుకోవడానికి ప్రభుత్వం అనుమతులు జారీ చేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ,సూరి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు జరిగి మూడు నెలలుకాకుండానే సర్దుబాట్లు సరికాదు

-ఖండించిన యుటిఎఫ్ నాయకులు


యుటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు జయచంద్రారెడ్డి, సుధాకర్

పుట్టపర్తిరూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త
రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ బదిలీలు జరిగి మూడు నెలలు కాకుండానే మరలా వనిసర్దుబాటు చేయడం సరికాదని, బదిలీలైన ఉపాధ్యాయులకు జీతాలు పరిష్కారం కాకుండానే మరలా పని సర్దుబాటు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు జయచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్‌లు తెలిపారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వారు తెలియజేస్తూ, జీవో నెంబర్ 117 వల్ల విద్యాశాఖ గందరగోళానికి గురి అవుతున్నదని, ఇలా నిరంతరం సర్దు బాటు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సర్దుబాటు అంశాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సర్దుబాట్లు ఖండించిన వారిలో యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు భూతన్న, సహాధ్యక్షులు బాబు, సీతామహాలక్ష్మి, కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు తాహిర్‌వలి, నారాయణస్వామి, రమీజాబి, హరికృష్ణ, చంద్రశేఖర్, శివశంకర్, రాష్ట్ర కన్వీనర్ మారుతి, శ్రీనివాసులు, ఆడిట్ కన్వీనర్ రామకృష్ణలు ఉన్నారు.

03ATP16_03ATP16.qxd 16-08-2023 PM 11:05 Page 1



# మైనార్టీల అభివృద్ధికి సీఎం జగన్ అత్యధిక ప్రాధాన్యత

## - నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త

రాష్ట్రంలో మైనార్టీలు రాజకీయంగా, ఆర్తికంగా, సామాజికంగా అత్యధిక అభివృద్ధి చెందేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. హర్ దిల్ మే వైఎస్ఆర్.. హమ్ సబ్ జగన్ కె సాత్ కార్యక్రమంలో భాగంగా సిండికేట్ నగర్‌లోని సిపిఐ కాలనీ మదీనా మసీదులో ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్‌నదీమ్ అహ్మద్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ముస్లిం మైనార్టీ మత పెద్దలకు వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీలకు చేకూరుతున్న ఆర్థిక, రాజకీయ లబ్దిని వివరించారు. ముస్లిం మద పెద్దలతో సమస్యలు అడిగి తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆ యా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతోందన్నారు. అందులో ప్రతి మైనార్టీ కుటుంబానికి మేలు కలుగుతోందన్నారు. ఈ కార్యక్రమం లో కార్పోరేటర్లు రహంతుల్లా, వైసీపీ నాయకులు షేక్షావలి, మజీద్ ఇమామ్, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



మేయర్‌తో మాట్లాడుతున్న మైనార్టీ నేతలు

# అభివృద్ధి చేస్తామంటే ఓట్లు వేశాం..

## - గెలిచాక మమ్మల్ని మరిచారు..- మేము ఓట్లు వేయకపోతే కౌన్సిలర్ గెలిచేవాడా..- అభివృద్ధిచెయ్యలేదు కాబట్టే టిడిపిలోకి చేరాం

అనంతపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త బ్యూరో

వైఎస్ఆర్‌సిపి నాయకులు కాలనీ అభివృద్ధి చేస్తామంటే వైసీపీ కౌన్సిలర్ ఓట్లు వేసి గెలిపించి మమ్మల్ని మరిచారని ఆ కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ అభివృద్ధి చేయలేదని తెలుగుదేశం పార్టీలోకి చేరామన్నారు. వివరాల్లోకి వెళితే గుత్తి పట్టణం ఎనిమిదవ వార్డు అంబేద్కర్ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో ఉంటున్న వారిని అభివృద్ధి చేస్తామని ఆర్భాటాలు చెప్పి గెలిచిన తర్వాత కాలనీని అభివృద్ధి కాదుకదా మనసులను కూడా మాట్లాడించిన పాపాన పోలేదన్నారు. ఆ కాలనీ ప్రజలు సోమవారం తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు పేద ప్రజల ఆశాజ్యోతి ఆపద అంటే అరక్షణంలో ముందుండే వ్యక్తి పెరుమాళ్ల జీవానందరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ కాలనీలో నివాసముంటున్న 30 కుటుంబాలు టిడిపిలోకి చేరినది వాస్తవమని, తెలుగుదేశం పార్టీకి వస్తున్న ప్రజాదరణని చూసి స్థానిక వైకాపా నాయకులు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అందుకనే వైసీపీ నాయకులు తేదేపాపై బురదజల్లు తూన్నయన్నారు. మేము ఓట్లు వేయకపోతే స్థానిక కౌన్సిలర్ గెలిచేవాడా నమ్మించి నమ్మక ద్రోహం చేసినది వైసీపా నాయకులని ఆ కాలనీ వాసు లు వైసీపీ నాయకులపై ధ్వజమెత్తారు. ఇప్పటికైనా అభివృద్ధి చేయండి కానీ ఆర్భాటాలు చేయవద్దని ఉన్న వాస్తవాలని కూడా ఒప్పుకోలేని పరిస్థితి వైసీపీ నాయకులకి దక్కిందన్నారు.



మాట్లాడుతున్న టీడీపీలోకి చేరిన వారు

# ఆరోగ్యమే మహాబాగ్యం - డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు

## - ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో కండ్లకలకపై ఉచిత హోమియో వైద్యశిభిరం

పామిడి, ఆగస్టు 16 ప్రభాతవార్త

ఆరోగ్యమే మహాబాగ్యం అని ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి, పామిడి లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అద్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో బుధవారం లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో కండ్లకలకపై విద్యార్థులకు అవగాహణ కల్పించిన అనంతరం ఉచిత హోమియో వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు మాట్లాడుతూ కండ్లకలక ఒకరి నుండి మరొకరికి త్వరగా వ్యాపిస్తుందని మొదట ఒక కంటిలో ప్రారంభమై మరొకంటికి విస్తరిస్తుందన్నారు. కంటినొప్పి, కళ్ళు ఎరుపెక్కటం, కళ్ళు వాయటం, దురద, మంట, నీరు కారటం, గుచ్చుకున్నట్లు అనిపించటం, కంటిరెప్పటు వాయటం, అతుక్కోవటం, వెలుతురును చూడలేకపోవటం కంజంక్టివైటీస్ (కండ్లకలక) వైరస్ లక్షణాలని తెలిపారు. తరుచూ కళ్ళను, చేతులను శుభ్రం చేసుకోవాలి, కళ్ళను తుడవటానికి శుభ్రమైన మెత్తటి వస్త్రాన్నే ఉపయోగించాలి, ఇరురులతో చేతును కలుప రాదని, కండ్లకలక వచ్చిన వారి కళ్ళను తాకకుండా, దుస్తులు, దుప్పట్లు, చేతిరుమాళ్ళను వాడకూడదని, కాంటాక్టులెన్స్‌లు వాడకుండా నల్లకళ్ళద్దాలను వాడాలని సూచించారు. కండ్లకలక నివారణకు హోమియో వైద్యం శ్రీరామరక్ష అంటూ ప్రతి ఒక్కరూ కండ్లకలక రాకుండా ముందస్తు హోమియోపతి మందులు వాడాలని, వైరస్ సోకిన వారు లక్షణాలను బటి మందులను వాడాలని తెలియజేశారు. కంటిచూపు బాగుంటే ఎవరి పనులను వారు విజయవంతంగా చేసుకోగలరని చూపు లేకుంటే జీవితం అంధకారమే అని అందు వల్ల కళ్ళను నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయిం చుకోవాని డాక్టర్ నల్లపాటి తిరు పతినాయుడు కోరారు. అనంతరం 1000 మంది విద్యార్థినీ విద్యార్థులకు కండ్లకలక రాకుండా నివారణకు ముందస్తుగా హోమియో మందులను పంపి ణీ చేశారు. లయన్ స్క్లబ్ డిస్ట్రిక్ చైర్‌ప ర్సన్ డాక్టర్ మురళీకృష్ణ, మెంబ ర్‌షిప్ చైర్‌పర్సన్ డాక్టర్ మహబూబ్ బాషా, పామిడి ఉపాద్యక్షులు జయరాం రావు, ప్రధాన కార్యదర్శి రఘువీర్ వావు, కోశాధికారి షేక్షావలి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రోషన్ జమీర్, డైరెక్టర్లు సుహాస్ కుమార్, సాయికిరణ్, మంజూనాథ్‌రావు, ముందే షేక్షావలి, పాఠశాల హెచ్ ఎం సతీష్‌కుమార్, ఉపాద్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



హోమియో మందును పంపిణీ చేస్తున్న డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు.

# విద్యార్థులు మహానీయుల అడుగుజాడల్లో నడవాలి

## - ఆల్ మతీను ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్ రఫి

అనంతపురం రూరల్,ఆగస్టు 16 ప్రభాతవార్త:

భారతదేశానికి స్వతంత్ర్యం తీసుకవచ్చిన మహానీయుల అడుగుజాడల్లో విద్యార్థులు నడవాలని ఆల్ మతీను ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్ రఫి పేర్కొన్నారు. అనంత రూరల్ మండలం కురుకుంట గ్రామ పంచాయితీలో గల ఆల్ మతీను ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో కరెస్పాండెంట్ రఫి ఆధ్వర్యంలో స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మహానీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాలి అర్పించి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్బంగా స్కూల్ కరెస్పాం డెంట్ రఫి మాట్లాడుతూ ఎంతో మంది మహానుభావులు బ్రిటీష్ వారితో పోరాటాలు చేయడంతోనే ఇవ్వాల మనం స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహిం చుకోవడం జరుగుతుందని కావున వారి ఆశయాలను కొనసాగి స్తామ న్నారు. నేటీ యువత మహానీ యుల ఆశయాలను ఆసరగా తీసుకుని వారి అడుగు జాడ ల్లో నడవాలన్నారు. అనంతరం వివిధ అటల పోటీలో గెలుపొందిన విద్యా ర్థులకు బహుమతులు అంద జేసి స్వీ ట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్ర మంలో టీచర్స్ ఫరీధా, గౌసీయా, అశ్రీఫా, షాహీనా, శ్రావణీ, పేరెంట్స్ కమిటీ మెంబర్స్ రవి, సల్మా, అనిల్, గోవర్ధన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండా ఎగరవేస్తున్న స్కూల్ కరెస్పాండెంట్ రఫి

# అర్హులందరికీ ఓటు హక్కుకల్పిస్తాం

## - స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల అధికారి సుధారాణి

శింగనమల, ఆగస్టు 16 ప్రభాతవార్త

నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులందరికీ ఓటు హక్కు కల్పిస్తామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల అధికారి సుధారాణి తెలిపారు. బుధవారం మండలకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల తహశీల్దారులు, అఖిల పక్ష పార్టీల నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి ఓటరు సర్వే వేగంగా జరుగుతోందని, కొన్ని కొన్ని గ్రామాల్లో సర్వర్ ప్రాబ్లం వల్ల కొద్దిగా వేగం పుంజుకోలేదని త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఇంటిలోని ఓటరు సర్వేను పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఓ.నల్లప్ప మాట్లాడుతూ.. బిఎల్‌ఓలు గ్రామాల్లోకి వచ్చే సమయాన్ని ముందుగానే తెలియజేయాలని, ఉదయం, సాయంత్రం వేళల్లో వస్తే ప్రజలు అందుబాటులో ఉండి ఓటరు సర్వే వేగవంతంగా జరుగుతు ందని సూచించారు. ఈ సమావేశంలో శింగనమల తహశీల్దారు ఈశ్వరమ్మ, గార్లదిన్నె తహశీల్దారు ఉషా, బుక్కరాయ సముద్రం తహశీల్దారు రమాదేవి, నార్పల డిటి రాజశేఖర్, యల్లనూరు డిటి స్వేత, పుట్లూరు డిప్యూటీ తహశీల్దారు మల్లేష్, శింగనమల ఈడిటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి

# కాంట్రాక్టు లెక్చరర్‌లను రెగ్యులర్ చేయడం ఆర్టికల్ 14, 16లకు విరుద్ధం

## - రెండు దశాబ్దాలుగా రిక్రూట్‌మెంట్ లేక ఎదురు చూస్తున్న లక్షల మందినిరుద్యోగులకు అన్యాయం - ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న అన్ని ఖాళీలకు నియామకాలు చేపట్టాలి - ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ నేతల విజ్ఞప్తి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త

కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులర్ చేయటం ఆర్టికల్ 14, 16లకు విరుద్దమని ఎన్‌టిఎ (నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావులు ప్రకటనలో పేర్కొన్నారు. జూన్ 2, 2014 మునుపు నియమింపబడిన కాంట్రాక్టు లెక్చరర్లను చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం సబబు కాదన్నారు. కాంట్రాక్టు లెక్చరర్లనియామకం సర్దుబాటుకై తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్నదని విశదీకరించారు. రెండు దశాబ్దాలుగా రిక్రూట్‌మెంట్ లేక రిక్రూట్‌మెంట్ కోసం ఎదురు చూస్తున్న లక్షల మంది నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని విశ్లేషించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న అన్ని ఖాళీలను 70 శాతం పదోన్న తులు ద్వారా 30 శాతం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా నియామకాలు జరపాల ని విజ్ఞప్తి చేశ్వారు. ఎటువంటి పరీక్షలు నిర్వహించకుండా నోటిఫికేషన్ లేకుండా క్రమ బద్దీకరణ చేయడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 16లను ఉల్లంఘించడమే అవుతుందన్నారు.

# బాధితునికి రూ.50వేల ఆర్థిక సాయం

అనంతపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త ప్రతినిధి

రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితునికి అనంత స్వచ్ఛంద సంస్థ, మహాలక్ష్మి సేవా ట్రస్టు, బెస్ట్ ఫ్రెండ్స్ సేవా సమితి, ఫ్రెండ్స్ సొసైటీ, సహృదయ సేవాసమితి ద్వారా 50 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని బుధవారం అందించారు. అనంతపురం నగరం హమాలీ కాలనీకి చెందిన మోహన్‌కృష్ణ ఈ నెల 15వ తేదీన గుంతకల్లులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అతన్ని అనంతపురంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడి డాక్టరు అతనికి మెడ వెన్నుముక విరిగాయని చెప్పారు. దాదాపు రూ.3లక్షలపైన ఖర్చు అవుతుందని తెలిపారు. దీంతో బాధితుని స్నేహితుడు జగన్ ద్వారా శ్రీదేవి, సుజాత, చంద్రలను కలిశారు. వారు ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టరుతో మాట్లాడారు. పేద కుటుంబమని, మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మోహన్ కృష్ణకు పలువురు దాతల ద్వారా అనంత స్వచ్ఛంద సంస్థ, మహాలక్ష్మి సేవా ట్రస్టు, బెస్ట్ ఫ్రెండ్స్ సేవా సమితి, ఫ్రెండ్స్ సొసైటీ, సహృదయ సేవాస మితిల ఆధ్వర్యంలో 50 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు, హెయిర్ బెడ్‌ను అందజేశారు. తాము పోస్టు పెట్టిన వెంటనే స్పందించి సాయం చేసిన దాతదలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సుజాత, శ్రీదేవి, జగన్, నిరంజన్, చంద్ర, అమర్, సురేష్, శబరి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న ట్రస్టు, సంస్థ సభ్యులు

# ఫ్యామిలి ఫిజీషియన్ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

బుక్కరాయసముద్రం, ఆగష్టు 16 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండలం జంతులూరు గ్రామంలో జరుగుచున్న ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని బుదవారం జిల్లా వైద్యాదికారి డాక్టర్ యుగందర్ ఆకస్మికంగా తనిఖి చేశారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతు ఫిజిషియన్ కార్యక్ర మంలో అందిస్తున్న సేవల పై ఆరాతీశారు. ఇందులో ఎంత మంది రక్తపోటు, డయాబెటిస్, అనీమియా గర్భవతులు, హైరిస్క్ గర్భవ తులకు అందిస్తున్న సేవలగురించి అడిగ తెలుసు కున్నారు. ఫ్యామిలీ ఫిజిషి యన్ కార్యక్రమంలో డాక్టర్‌తోపాటు అంగన్వాడి టీచ్చర్‌తో కలసి కార్యక్ర మంలో పాల్గొనవలెను పిల్లలకు అమీనియా ఉన్నట్లుయితే వారికి ప్రత్యేక వైద్యసేవలు అందించాలన్నారు. పిల్లల వ్యాక్సినేషన్ కు సంబందించి ఎంసి బి కార్డ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు డాక్టర్ తహీరున్నిసా, సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ, శ్రీజ, ఆరోగ్య కార్యకర్తలు నందిని, నాగరాజు, మహబూబ్‌పీరా తదితిరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాదికారి డాక్టర్ యుగందర్

# ఘనంగా గల్లా హర్ష జన్మదిన వేడుకలు

## - టీం బిఆర్‌కె ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

అనంతపురం కల్చరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త

జనసేన నాయకులు, చిరంజీవి యువత నాయకులు గల్లా హర్ష జన్మదిన వేడుకలను టీం బిఆర్‌కె ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం సర్వజన ఆసుపత్రిలో అన్నదానం చేశారు. లక్ష్మినగర్ బాలికల వసతి గృహంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అలాగే పిల్లలందరికీ బ్రెడ్లు, బిస్కెట్లు, చాకెట్లు పంపిణీ చేశారు. వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గల్లా హర్ష ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ప్రత్యేక పూజలు చేయించారు. సాయంత్రం పరుచూరి భవాని రవికుమార్ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి గల్లా హర్షకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భవాని రవికుమార్, రొళ్ల భాస్కర్, ఉత్తేజ్, దామోదర్, నేమారామ్, సంపత్, ఆకుల ప్రసాద్, మధు, డోన్ శ్రీనివాసులు, ఖాజా, చిన్నా, నవీన్, మోహన్, విజయ్, ముఖేష్, గల్లా హర్ష మిత్ర బృందం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



గల్లా హర్ష జన్మదిన వేడుకల సందర్భంగా అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

# డిఇఓకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్ఆర్‌టిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త

భారతదేశం 77వ స్వాతంత్ర్య దినోత్స వం సందర్భంగా ఆగస్టు 15వ తేదిన అనంతపురం జిల్లా పరేడ్ గ్రౌండ్స్‌లో అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరామ్ విద్యుత్ అటవీ శాఖ పర్యావరణ సైన్స్ అండ్ టెక్నాలజీ భూగర్భ గనులశాఖ మంత్రి, వైఎస్ ఆర్ సిపి రీజనల్ కోఆర్డినేటర్ అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతులు మీదుగా ఉత్తమ జిల్లా విద్యాశాఖ అధికారిగా అవార్డు అందుకున్నందుకు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన విప్లవాత్మకమైన విద్యా సంస్కర ణలను బాగా అమలు పరిచిన సందర్భంగా, జిల్లాలో విద్య శకటము ప్రథమ బహుమతి పొందిన సందర్భంగా అనంతపురం జిల్లా సర్వ శిక్ష అభియాన్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరాంని ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టిఎఫ్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె.ఓబుళపతి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.



డిఇఓకు అభినందనలు తెలియజేస్తున్న వైఎస్ఆర్‌టిఎఫ్ నేత

# నాటక అకాడమి చైర్మన్ ప్రమీళకు అభినందనలు

## - బుక్కరాయసముద్రం జడ్పిటీసీ నీలం భాస్కర్

శింగనమల, ఆగస్టు 16 ప్రభాతవార్త

ఇటీవల నూతనంగా నియమితులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్ సిహెచ్ ప్రమీళను బుక్కరాయసముద్రం మండలం జడ్పిటిసి నీలం భాస్కర్ బుధవారం మండల పరిధిలోని బండమీదపల్లి గ్రామంలో ఆమె స్వ గృహంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చెదల్ల గ్రామ సర్పంచు శ్రీనివాసరెడ్డి, వైసీపీ జిల్లా యువజనప్రధాన కార్యదర్శి జయపాల్ రమణ, బికెఎస్ స్టోర్ డీలర్ల సంఘం గౌరవ అధ్యక్షులు బండి పురుషోత్తం, చికెన్ నారాయణస్వామి, స్టోర్ డీలర్లసంఘం ఉపాధ్యక్షులు సాకే లక్ష్మినారా యణలు నాటక అకాడమిచైర్మన్ సిహెచ్‌ప్రమీళను శాలువాతో సత్కరించి పూల బొకేను అందించారు.



నాటక అకాడమిచైర్మన్‌కు అభినందనలు తెలుపుతున్న దృశ్యం

# ఎన్ఎంఎంఎస్ కొరకు దరఖాస్తు చేసుకోండి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త

2023 విద్యా సంవత్సరంలో జరగనున్న నేషనల్ మీన్స్-కం-మెరిట్‌స్కాలర్‌షిప్ పరీక్ష (ఎన్ఎంఎంఎస్) కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి. డిసెంబర్ 3న రాష్ట్రంలోని రెవెన్యూ డివిజన్ కేంద్రాలలో ఈ పరీక్ష నిర్వహించబడును. ఈ పరీక్ష వ్రాయుటకు రాష్ట్రంలోని 8వ తరగతి విద్యార్థులు అర్హులు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 50, ఇతరులకు 100 ఆన్‌లైన్ దరఖాస్తులు ఈ నెల 10 నుంచి ప్రారంభమయ్యాయని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనుటకు సెప్టెంబర్ 9తేది చివరి తేది కాగా పరీక్ష రుసుమునకు సెప్టెంబర్ 9 వరకు అవకాశం ఉందని ప్రభుత్వ పరీక్షల కార్యాలయ సంచాలకులు డి.దేవానందరెడ్డి ఒకప్రకటన ద్వారా తెలియజేశారు.

# అరవకూరు బిటి రోడ్డు పనులను పరిశీలించిన క్వాలాటీ కంట్రోలు

కూడేరు, ఆగస్టు 16, ప్రభాత వార్త: మండల కేంద్రం సమీసంలోని అనంతపురం మెయిన్ రోడ్ నుండి అరవకూరు గ్రామం వరకు బిటి రోడ్డు పనులను డిఈ భరత్ ప్రకాష్ రెడ్డి పనులపై క్వాలిటీ కంట్రోల్ చేయడం జరిగింది. పనులు నాణ్యతగా ఉన్నందు వలన ఆయన సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. అరవకూరు గ్రామ ప్రజలకు ఎన్నో సంవత్స రాలుగా చాలా ఆద్వాన స్థితిలో ఉన్నందున గ్రామ ప్రజలు వైసీపీ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా బీటీ రోడ్డు వెంటనే జిల్లా మంత్రులతో, అధికారులతో రోడ్డును మంజూరు చేయించడం జరిగిందని వారు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. బుధవారం అధికారులు రోడ్డు పనిలరు సరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఈ నలిని, మండల పంచాయతీ రజ్ ఇంజనీర్ శ్రీనివాసులు, కాంట్రా క్టర్ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనుల నాణ్యతను పరిశీలిస్తున్న ఇంజనీర్లు

# ఇండిపెండెన్స్ ఎక్షలన్సి అవార్డు అందుకున్న విజయసాయికుమార్

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త

గ్రామ స్వరాజ్యం ఫౌండేషన్, ఈఎఫ్ఐఎల్ సొసైటీ హైదరాబాద్ వారు అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ సేవకులకు ప్రతి ఏటా ఇచ్చేటువంటి అంతర్జాతీయ ఇండిపెండెన్స్ ఎక్షలన్సి అవార్డును హైదరాబాద్ లకడికపుల్‌లోని వాసవి కళ్యాణ మండపంలో బుధవారం తెలంగాణ బిసి కమీషన్ చైర్మన్ రాములు, టిఆర్ఎస్ నాయకులు దేవానంద్, బుల్లితెర నటులు రామరావు, మిస్ ఇండియా సుధాజైన్ తదితరుల చేతుల మీదుగా సాయి ట్రస్ట్ అధ్యక్షులు విజయసాయికుమార్ అందుకున్నారు. గత 34 సంవత్సరాలుగా అనేక సేవా కార్య క్రమాలు నిర్వహిస్తూ ప్రతి నిత్యం వందలాది మందికి ఆకలి తీరుస్తూ వైద్య శిబిరాల ద్వారా గుండె ఆపరేషన్‌ల ద్వారా ఎంతో మంది ప్రాణాలను నిలబెడుతూ ఏ విద్యార్థి కూడా పేదరికంతో విద్య ఆపకూడదనే సంకల్పంతో ఎంతో మందికి విద్యాదానం చేస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారికి వారి కుటుంబాలకు ఆసరాగా వుంటూ ఏ వ్యక్తి కూడా అనాథగా చనిపోకూడదనే సత్‌సంకల్పంతో ప్రతి నిత్యం ఎంతో మంది అనాథలు, అభ్యాగులకు సేవలందిస్తున్నందుకు ఈ వార్డును అందచేశారు. ఈ అవార్డును అందుకున్న విజయసాయికుమార్‌ను అధికారులు, అనధికారులు, సాయిట్రస్ట్ సిబ్బంది, తదితరులు అభినందించారు.



అవార్డును అందుకుంటున్న విజయసాయికుమార్

# ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో రేపటి నుంచి డిగ్రీ తరగతులు ప్రారంభం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త

స్థానిక ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి మొదటి, రెండవ, మూడవ సంవత్సరం డిగ్రీ విద్యార్థులకు రేపటి (గురు వారం) నుంచి తరగతులు మొదలవుతాయని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.ప్రభాకర్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరం మేనేజ్‌మెంట్‌కోటాలో అడ్మిషన్‌పొం దగోరు వారు కళాశాల ప్రిన్సి పాల్‌ను 10, ఇంటర్మీడియట్ మార్క్‌లిస్ట్‌లు, సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతోపాటు సంప్రదించాలని ప్రిన్సిపాల్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇతర వివరాలకు 8639204909, 8297531541 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

**CHANGE OF NAME**

I,SUNAR LIYAQATH ALI (OLD NAME) S/O SUNAR ABDUL SATTAR SAB, H.NO-16-7-18A, HINDUPUR, SRI SATYA SAI -DT. CHANGING MY NAME FROM SUNAR LIYAQATH ALI TO **SHAIK LIYAKHAT ALI (NEW NAME),** HENCEFORTH I AM BEING CALLED AS SHAIK LIYAKHAT ALI FOR ALL PURPOSES

**CHANGE OF NAME**

I,RAMAVATH NARSARAM VENKATESH (OLD NAME) S/O RAMAVATH NARSARAM, H.NO-7-5-15, HINDUPUR, SRI SATYA SAI -DT. CHANGING MY NAME FROM RAMAVATH NARSARAM VENKATESH TO RAMAVATH NARSARAM **VENKATESH VAISHNAV (NEW NAME),** HENCEFORTH I AM BEING CALLED AS RAMAVATH NARSARAM VENKATESH VAISHNAV FOR ALL PURPOSES.

# గాజుల ఆదినారాయణను కలిసిన దండు శ్రీనివాసులు

శింగనమల, ఆగస్టు 16 ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, లీగల్ సెల్ నాయకులు గాజుల ఆదినారాయణను బుధవారం టిడిపి రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి దండు శ్రీనివా సులు మర్యాద పూర్వక ంగా కలిశారు. ఆయనతోపాటు జంగంశెట్టి నవీన్‌కుమార్, లక్ష్మినరసింహా, మాసుల మల్లికార్జున, టైలర్ శీనా, కల్లుమడి రమేష్, గుమ్మేపల్లి రమేష్, రంగస్వామి, పవన్‌కుమార్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



గాజుల ఆదినారాయణతో దండు శ్రీనివాసులు

# గొర్రెల కాపర్లకు ఒక్కరోజు శిక్షణ

## - వెటర్నరీ ఏడి పద్మనాభం

శింగనమల, ఆగస్టు 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వెటర్నరీ ఆసుపత్రిలో 17వ తేది (గురువారం) ఉదయం 10 గంటలకు గొర్రెల కాపర్లకు, గొర్రెల పోషణ, సంరక్షణ, యాజమాన్య పద్దతుల గురించి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెటర్నరీ ఏడి పద్మ నాభం తెలిపారు. బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మండల కేంద్రంలోని ప్రాంతీయ పశువైద్య శాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గొర్రెలకాపర్ల శిక్షణ కేంద్రం ప్యాపిలీ, నంద్యాల జిల్లావారు నిర్వహిస్తారని కావున గొర్రెల కాపర్లు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



ఏడి పద్మనాభం

# ఆనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి కార్యకర్తని పరామర్శించిన టిడిపి నాయకులు

అనంతపురం రూరల్, ఆగస్టు16ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం సోమలదొడ్డి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త అయిన హనుమంతరెడ్డి ఇటీవల కాలంలో కిందపడి చెయ్యి విరగంతో విరిగిన చెయ్యికి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద బాధ పడుతున్న విషయం మాజీ మంత్రి పరిటాల సునీత, యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ తెలియడంతో వారు వెంటనే ఆనారోగ్యంతో బాధపడుతున్న హనుమంతరెడ్డి ఇంటికి పోయి పరామర్శించి రావాలని మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణకు తెలపడంతో బుధవారం ఆయన టిడిపి నాయకులతో కలసి హనుమంతరెడ్డి పరామర్శించడం జరిగింది.



టిడిపి కార్యకర్త హనుమంతరెడ్డిని పరామర్శిస్తున్న నాయకులు.

# బి.యాలేరు పంచాయతీలో మహాశక్తి చైతన్యయాత్ర

ఆత్మకూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని బి.యాలేరు గ్రామంలో తెదేపా నాయకులు తెలుగు మహిళ మహాశక్తి చైతన్య యాత్ర కార్యక్రమం బుధవారం కన్వీనర్ శ్రీనివాసు లు ఆధ్వర్యంలో నిర్వహించారు .గ్రామప్రజలకు గత తెదేపా ప్రభుత్వం పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ చంద్రబాబునాయు డు ప్రకటించినమినీ మేనిఫెస్టో పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ వేణుగోపాల్, తెదేపా నాయకులు రాజరమేష్, బండి పరుశురాం, మాజీ ఎంపిపి మారెక్క, తదితర నాయకులు పాల్గోన్నారు.



తెదేపా మేనిఫెస్టోను ప్రజలకు తెలియజేస్తూన్న తెదేపా నాయకులు

# సంగమేశ్వర కాలనీలో త్రాగునీటి కటకట

## - పట్టించుకోని పంచాయతీ అధికారులు - త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి - కరెంట్ కోరతతో హ్యాండ్ పంప్ ఏర్పాటు చేయాలి

కూడేరు, ఆగస్టు 16, ప్రభాత వార్త: స్థానిక మండల కేంద్రం లోని శ్రీ సంగమేశ్వర కాలనీ య ందు గత ఐదు రోజుల నుండి త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉన్నదని మహిళలు, కాలనీ వాసు లు వాపోతున్నారు. అధికా రుల దృష్టికి పలుమార్లు నీటి సమస్యను తెలియజేసిన అధికారులు పరిష్కార మార్గం చూపలేదని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది, కరెంట్ కోరతతో నీటి సమస్య కూడా ఉక్కువగా ఉన్నదని, ఒక బోరు ప్రత్యామ్యంగా హ్యాండ్ పంపు ఏర్పాటు చేసి నీటి సమస్యను తీర్చాలని కాలనీ వాసులు మండల అధికారులను, గ్రామ సచివాలయ అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు.



కబ్జాకు గురైన పంచాయతీ హ్యాండ్ బోర్

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన పెద్దక్కకు ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ శివశంకర్

అనంతపురం రూరల్, ఆగస్టు16ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం చిన్నంపల్లి గ్రామ పంచాయితీకి చెందిన హరిజన పెద్దక్కకు ఇంటీవల కాలంలో వైఎస్సాఆర్ కాలనీ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగి ఆమె కాళ్ళకు తీవ్ర గాయాలు కావడంతో వైద్యులు కర్నూల్‌కు పంపడంతో గాయమైన కాలును తీసివేయడంతో కాలు తీసివేసిన విషయంను గ్రామ సర్పంచ్ ఎం.శివశంకర్‌కు తెలియడంతో ఆయన కర్నూల్ ఆసుపత్రిలో చికిత్స పొంతుతున్న పెద్దక్కను పరామర్శించి ఆరోగ్య ఖర్చుల కోసం రూ.5వేలు ఆర్థిక సహాయంను అందజేశారు.



పెద్దక్కకు ఆర్థిక సహాయం అందిస్తున్న సర్పంచ్ శివశంకర్.

# తేదేపా అభ్యర్థిని గెలిపించండి

## - రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు



ప్రచారం నిర్వహిస్తున్న తేదేపా నాయకులు, కార్యకర్తలు

అగళి, ఆగస్టు 16 ప్రభాతవార్త : మండల కేంద్రమైన అగళి రెండవ వార్డు తెలుగుదేశం మద్దతు దారునిగా పోటీ చేసిన నరసింహ మూర్తిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండు మల తిప్పేస్వామి ప్రచారం నిర్వహించారు. ముందుగా అగళి శంకరేశ్వర స్వామి దేవాలయం, మైలార లింగేశ్వరస్వామి, మారెమ్మ దేవతలకు పూజలు నిర్వహించిన అనంతరం ప్రచారం మొదలు పెట్టారు. అగళి ఎస్సీ కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశ ంపార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ కాపు, బ్రాహ్మణ కార్పోరేషన్ల ద్వారా లక్షలాది మందికి లక్షలాది రూపాయల సబ్సిడి ఇచ్చి తెలుగుదేశ ంప్రభుత్వం ఆదుకుందని, అదే విధంగా కొన్ని దశాబ్దాలుగా చేయని హైవే రోడ్డును మంజూరు చేయించారని, రొళ్ల, గుండుమల, గుడిబండ, మూడు ప్రాంతాల్లో మూడు కళాశాలలో, మూడు రెసిడెన్షియల్ హాస్టళ్లను తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదని, ఒక్క నియోజకవర్గానికే 40 నుంచి 50 కోట్ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్‌ను తెచ్చి పేదల ఆరోగ్యానికి, ఆపరేషన్ చేయించుకున్న వారికి అందించిందని, హంద్రీనీవా పనులను పరుగులు పెట్టించామన్నారు. ఇలా అభివృద్ధి సంక్షేమాన్ని సమపల్లలో చూపించిందని, అదే వైఎస్ఆర్ పార్టీ మొక్కుడు క్యాక్రమమే కానీ, అభివృద్ధి అనేది కానరాలేదని, వీరి హయాంలో దౌర్జన్యాలు, హింస, దాడులు తప్పా మరేవీ కనపడవని గుండుమల ఎద్దేవా చేశారు. అందుకే తెలుగు దేశం మద్దతు దారులు రెండవవార్డుమెంబర్‌గా పోటీచేసిన నరసింహామూర్తికి కేటాయించిన గౌను గుర్తుకు ఓటు వేసి మెజార్టీప్రజలు గెలిపించాలని గుండుమల ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగుదేశ ంపార్టీ ఎమ్మెల్యే టికెట్టు ఆశావహులు, జయకుమార్, కృష్ణమూర్తి, హనుమంతరాయ, మంజునాథ్, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి శ్రీనివాసమూర్తి, జడ్పిటిసి ఉమేష్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, కన్వీనర్ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి జయరామ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, నాయకులు తిప్పేస్వామి, రంగ, నరసింహయ్య, బసవరాజు, ఎంపిటిసి రంగమ్మ, మాజీ సర్పంచు శివలింగప్ప, షౌకతలి తదితరులు ఉన్నారు.

# బత్తలపల్లి ఎస్ఐకు సిఐగా పదోన్నతి



సిఐగా పదోన్నతి పొందిన ఎస్ఐ శ్రీహర్ష

బత్తలపల్లి, ఆగష్టు 16 ప్రభాతవార్త : మండలంలోని పోలీస్‌స్టేషన్‌లో సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న టివి శ్రీహర్షకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఎస్పి మాధవరెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి కల్పించారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం 2009బ్యాచ్‌కు చెందిన 41మంది ఎస్ఐలకు సిఐలుగా పదోన్నతి కల్పించి జీవోను విడుదల చేసింది. పదోన్నతి పొందిన వారు కర్నూలు రేంజ్ డిఐజి వద్ద రిపోర్టు చేసుకోవాలనే ఉత్తర్వులు అందినట్లు పదోన్నతి పొందిన ఎస్ఐ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో 26నెలల పాటు విధులు నిర్వహించిన ఎస్ఐకు సిఐగా పదోన్నతి రావడంపట్ల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పార్టీ బలోపేతానికి ప్రజా సేవకుల నియామకం



సమావేశమైన బిజెపి నాయకులు

ధర్మవరం టౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త : నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని వటివ్వ వరిచేందుకు స్థానిక పార్టీ ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. మాజీ ఎంఎల్ఎ గోను గుంట్ల సూర్యనారాయణ ఆదేశాల మేరకు ప్రతి 50 కుటుంబాలకు ఒక ప్రజా సేవకున్ని నియమించనున్నారు. నియమితులైన ప్రజా సేవకులు క్షేత్రస్థాయిలో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో తోడ్పడుతూ పార్టీని బలోపేతం చేస్తారు. ప్రజా సేవకుల నియామక అంశంపై బుధవారం నాయకులు సమావేశమై చర్చించారు. ఇప్పటికే 80 శాతం నియామకాలు పూర్తయినట్లు వారు తెలిపారు. పట్టణ అధ్యక్షుడు డిష్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పలువురు నాయకులు, వార్డు ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో చిరుత మృతి



మృతి చెందిన చిరుత

మడకశిర టౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త : మండలంలోని మెలవాయి గ్రామ సమీపంలో ఉన్న కొండ ప్రాంతంలో అనుమానాస్పద స్తిఇలో చిరుతపులి మృతి చెందింది. అటవీ ప్రాంతంలో మృతి చెంది పడిఉన్న చిరుత పులి మృతదేహాన్ని పశువుల కాపర్లు చూపి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమయం ఆరు గంటలు అవుతుంది కాబట్టి చిరుతకు గురువారం ఫారెస్ట్ కార్యాలయంలో ఆవరణంలో పంచనామా నిర్వహిస్తామని వెటర్నరీ ఏడి అమర్ తెలిపారు. చిరుత మృతికి గల కారణాలు పంచనామా నిర్వహించిన తర్వాత తెలుపుతామని ఆయన తెలిపారు. సబ్ డిఎఫ్ ఆనంద్ వెంట పెనుకొండ రేంజర్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, ఫారెస్ట్ ఆఫీసర్లు కుళ్లాయప్ప, శ్రీనివాసులు, వెటర్నరీ ఎడి డాక్టర్ అమర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి వాజ్‌పేయి సంస్కరణలు దోహదం

## వాజ్‌పేయి వర్ధంతి వేడుకల్లో బిజెపి నాయకులు



వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు

ధర్మవరం టౌన్; ఆగస్టు 16 ప్రభాత వార్త : దేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి పాలనలో జరిగిన పలు సంస్కరణలు దేశాభివృద్ధికి దోహదం చేశాయని స్థానిక బిజెపి నాయకులు అన్నారు. వాజ్‌జేయి వర్ధంతి వేడుకల సందర్భంగా బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కన్వీనర్ డిష్ రాజు మాట్లాడుతూ నాటి బిజెపి పాలన ఆదర్శవంతంగా సాగిందన్నారు. దేశంలో వాజ్‌పేయి ప్రవేశపెట్టిన పథకాలు, కార్యక్రమాలు ప్రజల జీవనవిధానంలో గొప్ప మార్పు తెచ్చాయని తెలిపారు. వాజ్‌పేయి అనుసరించిన రాజనీతిజ్ఞత అమోఘమన్నారు. గెలుపు ఓటములను సమాన దృష్టితో చూసిన మహోన్నతుడని ఆయన కీర్తించారు. చతుర్భుజి పేరుతో దేశంలో జాతీయ రహదారుల నిర్మాణాలతో పాటు నదుల అనుసంధానం వంటి అనేక కార్యక్రమాలతో దేశాభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఘనత వాజ్‌పేయికే దక్కుతుందన్నారు. ఆదర్శవంతుడైన వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి

## - 8 ద్విచక్ర వాహనాలు 28,290 నగదు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న నగదు, బైకులు, సెల్‌ఫోన్లను జూదరులను చూపుతున్న పోలీసులు

మడకశిర టౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త : మండల పరిధిలోని నీలకంఠాపురం గ్రామ సమీపంలోని పొలాల్లో పేకాట ఆడుతున్న స్థావరంపై బుధవారం పోలీసులు దాడి చేశారు. జిల్లా ఎ స్పీ మాధవరెడ్డి డిఎస్పీల ఆదేశాల మేరకు సిఐ సురేష్‌బాబు, ఆధ్వర్యంలో ఎస్సై లోకేష్ తన సిబ్బంది మెరుపు దాడి చేసి ఏడుమందిని పట్టుకుని, కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి 28,290 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై లోకేష్ తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడైనాసరే పేకాట, ఆన్‌లైన్ మట్కా, జూదం, ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సిఐ సురేష్ ఎస్సై లోకేష్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో పేకాట, ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్, ఆన్‌లైన్‌జూదం, మట్కాలాంటివి ఆడి జీవితాలుపాడు చేసుకోవద్దని, ఐపిఎల్‌బెట్టింగ్‌లుచేస్తూ, ఆన్‌లైన్‌మట్కా, జూదం ఆన్‌లైన్‌గేమ్‌లు ఆడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆడిన వారు దొరికితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా యువత ఇలాంటి ఆన్‌లైన్ జూదం, క్రికెట్ బెట్టింగ్‌లు ఆడుతూ అత్యాశకు పోయి జీవితాలు పాడు చేసుకోవద్దని ఆర్థికంగా నష్ట పోరతాని కేసులు నమోదయితే ఉద్యోగ అవకాశాలు, ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. పేకాట, ఆన్‌లైన్ మట్కా, జూదం ఐపిఎల్‌క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే వారి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

# ఉత్తమ సేవలకు గుర్తింపు

అగళి, ఆగస్టు 16 ప్రభాతవార్త : అగళి తహశీల్దారుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న జమానుల్లా ఖాన్ సేవలకు గుర్తింపుగా సబ్ కలెక్టర్ కార్తిక్ ఉత్తమ తహశీల్దారుగా సన్మానించి గౌరవించారు. అదే విధంగా విద్యుత్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన లైన్‌మెన్ ఉమాపతి, ఆరోగ్య శాఖలో ల్యాబ్ టెక్నీషియన్‌గా సేవలు అందించిన భూషణ్‌నాయక్‌నుస్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఉత్తమ లైన్‌మెన్‌గా ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్‌ను సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందించారు. తహశీల్దారు జమానుల్లా ఖాన్ అగళి మండలానికి వచ్చి మూడు నెలలు అయినా మంచి సేవలు అందించారన్న ఉద్దేశ్యంతో ఉత్తమ తహశీల్దారుగా సబ్ కలెక్టర్ గుర్తించి సన్మానించి ప్రశంసా పత్రాన్ని ఇచ్చారు. తహశీల్దారు జమానుల్లా ఖాన్‌ను, లైన్‌మెన్ ఉమాపతిని తహశీల్దారు కార్యాలయంలో ప్రత్యేకంగా బుధవారం పూల మాలలతో, శాలువాలతో సన్మానించారు.

# అవార్డు గ్రహీత పూజారి రామ నాగేష్‌కు ఘన సన్మానం



రామ నాగేష్‌ను సన్మానిస్తున్న ఎంఈఓలు ఉపాధ్యాయులు

కనగానపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త : 77స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పుట్టపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షమ్మ నుంచి ఎంఈఓ కార్యాలయం మెసెంజర్ బి రామ్ నాగేష్ ఉత్తమ మెసెంజర్ అవార్డుకు ఎంపికయ్యారు. కాగా మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం ఎంఈఓ 1, 2 అరుణమ్మ, శ్రీదేవి ఆధ్వర యంలో ఉత్తమ మెసెంజర్ అవార్డు అందుకున్న పూజారి రామ నాగేష్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగి నిబద్ధత పని చేస్తే ప్రతి ఒక్కరికీ ఇలాంటి అవార్డుతో ప్రభుత్వం సన్మానిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి స్కూల్ హెచ్‌ఎం ఉషారాణి, ఎంటిఎస్ ఉపాధ్యాయుడు హనుమంతరెడ్డి, ఎంఐఎస్ మండల కోఆర్డినేటర్ రామన్న, ఎంఈఓ కార్యాలయ అకౌంటెంట్ బుల్లే రాజేష్‌బాబు, ఐఆర్టి ఉపాధ్యాయులు జగదీష్, లలితమ్మ, సిఆర్‌పిలు గట్టు మారుతి ప్రసాద్‌రెడ్డి, సునీత, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ హాస్టల్ వార్డెన్‌గా వెంకటేషులు



మంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న ఉత్తమ హాస్టల్ వార్డెన్ వెంకటేషులు

కనగానపల్లి, ఆగస్టు 16 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ హాస్టల్‌లో వార్డెన్‌గా పని చేస్తున్న వెంకటేషులకు ఆగస్టు 15వ తేది 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పుట్టపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం చేతుల మీదుగా ఉత్తమ హాస్టల్ వార్డెన్‌గా వెంకటేషులు అవార్డు అందుకున్నారు.

# గుత్తికోట ఫోటోతో తపాలా బిల్ల విడుదల చేయాలి



విజయభాస్కర్ చౌదరి (ఫైల్‌ఫోటో)

గుత్తి, ఆగస్టు 16 ప్రభాతవార్త : చారిత్రక నేపథ్యం కలిగి దేశంలోనే అతిపొడవైన కోటగోడ కలిగిన రెండవదైన గుత్తికోట చిత్రం ఫోటోతో కేంద్ర ప్రభుత్వం తలాపా బిల్ల విడుదల చేయాలని గుత్తికోట సంరక్షణ సమితి చైర్మన్ విజయభాస్కర్‌చౌదరి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అశోకుని కాలం నుండి 20 రాజవంశాలు పరిపాలించిన గుత్తికోట ప్రాశస్త్యం ఎనలేనిదన్నారు. ఇప్పటికి కట్టడాలు పదిలంగా వున్నాయని కోటను పర్యాటకపరంగా అభివృద్ధి పరచాలని ఆయన కోరారు. కోట్లాది రూపాయల అంచనాతో ప్రతిపాదనలు చేపట్టినప్పటికి కార్యరూపం దాల్చలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం స్పందించి గుత్తికోట ప్రాశస్త్యాన్ని తెలిపేలా తపాల బిల్ల విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు పాల్గొన్నారు.

# ధర్మవరం పట్టణ,గ్రామీణ ప్రజలకు శుభవార్త






ధర్మవరం డిపో మేనేజర్ మొతిలాల్,హనుమాన్ దర్శన్ పోస్టర్

ధర్మవరం, ఆగస్టు 16.ప్రభాతవార్త: శ్రావణ మాసంలో ప్రతి మంగళవారం మరియు శనివారం ఒకే రోజు మురడి,నేమకల్లు,కసాపురం దర్శించుటకు ధర్మవరం డిపో నుండి బస్సులు నడుపుతున్నట్లు మేనేజర్ మొతిలాల్ తెలిపారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏపిఎస్ ఆర్టిసి డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు.కనుక పట్టణ ప్రజలు ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోని ఆంజనేయస్వామి కృపకు పాత్రులు కాగలరని డిపో మేనేజర్ మొతిలాల్ తెలియజేశారు.రిజర్వేషన్ సౌకర్యం కూడా కలదు.పెద్దలకు 600,పిల్లలకు 300 రూపాయలు.ఆగసుట నెలలో 19,22,26,29 తేదిలలో,సెప్టెంబర్ నెలలో 2,5,9,12 తేదిలలో బస్సు సౌకర్యం కలదు.ఒకే బ్యాచ్‌కు చెందిన భక్తులకు ప్రత్యేక రిజర్వేజషన్ సౌకర్యం కూడా కలదని డిపో మేనేజర్ తెలిపారు.మరిన్ని వివరాలకు బుకింగ్ కోరకు సెల్ 7382860947ను సంప్రదించాలన్నారు.

# ఉరవకొండ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో ఒకే ఒక్కడు..!

**-ఉన్న కాంపౌండర్‌ను మార్చిలో బదిలీచేసి మరొకరి నియమించని దైన్యం**

**-స్వీపర్ మొదలు అన్నీ తానై వ్యవహరిస్తున్న సీనియర్ వైద్యాధికారి**



పట్టణంలోని ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి

ఉరవకొండ, ఆగస్టు 16 ప్రభాతవార్త : నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని 50 పడకల ప్రభుత్వా సుపత్రి ఆవరణంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. దాదాపు 5 నెలల కాలంలో ఇక్కడ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ ఎస్.ఎం.డి.షఫీ అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. మార్చి నెలలో ఇక్కడ కాంపౌండర్‌గా పనిచేస్తున్న మహేష్‌ను గుమ్మగట్టకు బదిలీ చేయడంతో నాటి నుండి నేటి వరకు సీనియర్ వైద్యాధికారే స్వీపర్ మొదలు అన్ని బాధ్యతలు నిర్వహించాల్సి వస్తోంది. వివరాల్లోకి వెళితే...ఉరవకొండ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలకు సీనియర్ వైద్యాధికారితోపాటు మరో నలుగురు సిబ్బంది పోస్టులు కేటాయింపు జరిగివుండగా పదుల సంవత్సరాలుగా ఏఎన్ఎం, నర్సింగ్ ఆర్డర్లి, పీటీఎస్ స్వీపర్ (స్కావెంజర్) పోస్టులు భర్తీకు నోచుకోకపోగా కాంపౌండర్ పోస్టు మాత్రమే భర్తీ అవుతూ వస్తోంది. రోజుకు 100కు పైచీలకు ఓపీ ఉండే ఆసుపత్రికు సీనియర్ వైద్యాధికారి కాంపౌండర్‌తో కలిసి అన్ని పనులు చేసుకొంటూ ఆయుష్‌శాఖ పిలుపు మేరకు అవగాహన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూ పురాతన ఆయుర్వేద వైద్యంను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లగలిగారు. అయితే ఈ ఏడాది మార్చిలో కాంపౌండర్‌గా పనిచేస్తున్న మహేష్‌ను గుమ్మగట్ట ఆసుపత్రికి బదిలీ చేయడంతో సీనియర్ వైద్యాధికారి ఒకే ఒక్కడిగా మిగిలిపోవాల్సి వచ్చింది. దీంతో ఆయన తన హోదాను మరిచి రోగులను పరీక్షించడం, వారికి మందులు ఇవ్వడంతోపాటు చివరికి ఆసుపత్రిలో స్వీపర్ పని కూడా చేసుకునే దుస్థితి ఏర్పడింది. ఇక్కడ పనిచేస్తున్న వారిని మరొక చోటికి బదిలీ చేసిన ఆయుష్ ఉన్నతాధికారులు ఇక్కడికి మరొకరి నియమించకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఆసుపత్రికి కేటాయించిన పోస్టులు భర్తీ చేయక, ఉన్నవారిని బదిలీ చేసి ఆయుర్వేద వైద్యాన్ని ప్రజలకు దూరం చేస్తోందని పలువురు వాపోతున్నారు.

**నిధుల మంజూరైనా ప్రారంభంకాని నిర్మాణ పనులు :** కాగా శాశ్విత భవనాలులేని ఆయుర్వేద వైద్యశాలకు గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రభుత్వం 22 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినా నేటికీ నిర్మాణ పనులు మాత్రం ప్రారంభానికి నోచుకోలేదు. నూతన వైద్యశాల నిర్మాణానికి ప్రత్యేకంగా స్థలం సేకరించడం కంటే ఎంతో విశాలమైన మైదానం ఉన్న ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి ఆవరణంలోనే వైద్యశాలను నిర్మించాలని ఉన్నతాధికారులు నిర్ణయించినా కొందరు అడ్డంకులు సృష్టించడంతో ఆ ప్రక్రియ ఎక్కడికక్కడే నిలబడి పోయిందని తెలుస్తోంది. తత్ఫలితంగా చాలీ చాలని రెండు మూడు గదులున్న ఆసుపత్రి సిబ్బందికి చెందిన దాదాపు శిదిజలమైన క్వార్టర్స్‌లోను ఆయుర్వేద వైద్యశాలను నిర్వహిస్తున్నారు.

# ఒక కుటుంబం ఓట్లన్నీ ఒకే బూత్ పరిధిలోకి క్రమపద్ధతిన తీసుకురండి..!

**-ఓటర్ల జాబితా ఇంటింటి సర్వేపై సమావేశంలో రాజకీయ పార్టీలు**



రాజకీయ పార్టీల సమావేశం దృశ్యం

ఉరవకొండ, ఆగస్టు 16 ప్రభాతవార్త : ఓటర్ల జాబితాలో ఒక కుటుంబానికి చెందిన ఓట్లు క్రమ పద్ధతిన లేకుండా వివిధ డోర్ నంబర్లలో వివిధ పోలింగ్ బూత్‌ల పరిధిలో ఉన్నాయని దీనివల్ల ఎన్నికల్లో అనేక మంది ఓటు హక్కును విని యోగించుకోలేక పోతున్నా రని ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఒక కుటుంబానికి చెందిన ఓట్లన్నీ ఒకే పోలింగ్ బూత్ పరిధిలో క్రమ పద్ధతిన తీసుకురావాలని రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో కోరాయి. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ఎలక్టోరోల్ అధికారి గణప శంకరయ్య అధ్యక్షతన మండలస్థాయి రాజకీయ పార్టీల సమావేశం జరిగింది. సమావేశంలో సదరు సమస్యను వైసీపీ ప్రతినిధి యం.బసవరాజు ప్రస్తావించగా అన్ని పార్టీలు బలపర్చాయి. పట్టణంలోని బూత్ నంబర్ 133 పరిధిలో బ్రతికున్న వారిని చనిపోయారని ఆ ఓట్లు తొలగించాలని టీడీపీ పిర్యాదు చేసిందని తీనిపై స ్పందించాలని ఆయన కోరారు. బ్రతికున్నవారి ఓట్లు తొలగించకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. బీఎల్ఓలు ఇంటింటి సర్వే సక్రమంగా నిర్వహించడం లేదని వారివద్ద ఫారమ్-6,8లు ఉండటం లేదని జిరాక్స్ చేయించుకొని రమ్మని కోరుతున్నారని టీడీపీ ప్రతినిధులు ఎన్.విజయభాస్కర్, మోపిడి గోవిందు, కాంగ్రెస్ నాయకులు ఇంద్రావతి ఓబులేసు, సోనియా శీనా చెప్పారు. దీంతో ఈఆర్ఓ గణప శంకరయ్య మాట్లాడుతూ కార్యాలయంలో ఫారమ్‌లు అందుబాటులో ఉన్నాయని బీఎల్ఓలు వాటిని తీసుకుని పోయేలా చూస్తామన్నారు. వైసీపీ ప్రతినిధి యం.నరసింహులు మాట్లాడుతూ వెలిగొండకు చెందిన కొందరు ఓటర్లు జీవనోపాధికై కర్నాటక రాష్ట్రంలో ఉంటున్నారని అయితే వారి రేషన్ కార్డులు, ఆధార్ అన్నీ ఇక్కడే ఉన్నాయని ఇంటింటి సర్వేలో భాగంగా వారి ఓట్లు తొలగించాలని టీడీపీ కోరవడంతో తొలగించడానికి యత్నిస్తున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుచుకోవద్దని ఓటరును సంప్రదించి వారి అభిప్రాయం తెలుసుకొని ఆపై చర్యలు తీసుకోవాలని కోరారు. వైసీపీ ప్రతినిధి యం.బసవరాజు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పిర్యాదుకు ప్రతిగా టీడీపీవారు కూడా ఓట్ల తొలగింపుపై పిర్యాదు చేసినట్లు తెలిసిందని ఇది వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. దీంతో స్పందించిన ఈఆర్ఓ గణప శంకరయ్య మాట్లాడుతూ పిర్యాదు చేసిన మాట వాస్తవమేనన్నారు. ఒక పార్టీ చేసిన పిర్యాదుల వివరాలను మరొక పార్టీకు ఇవ్వడం కుదరదని పారదర్శకంగా విచారణ కొనసాగిస్తామన్నారు. ఇప్పటివరకు ఆన్‌లైన్ ద్వారానే ఇంటింటి సర్వే 78శాతం పూర్తీ అయిందని మ్యానువల్‌లో ఎక్కువ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ జి.మునీంద్ర, సీనియర్ సహాయకులు యం.బి.సాయిక్రిష్ణవంశీ, టీడీపీ ప్రతినిధి పి.రాజేష్, బీజేపీ ప్రతినిధి నిరంజన్‌శెట్టి, సీపీఐ ప్రతినిధి తలారి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అందని రేషన్ బియ్యం

## - అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు



తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న నాగేంద్ర

గుడిబండ, ఆగస్టు 16 ప్రభాతవార్త : మండల పరిధిలోని శంకరగల్లు గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం ప్రజలకు సరిగా అందడం లేదంటూ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. ఆగస్టు నెలకు సంబంధించిన రేషన్ బియ్యం పంపిణీలో కొంత మంది పేద ప్రజలకు బియ్యం లేవంటూ బయోమెట్రిక్ వేయించుకుని వచ్చే నెల బియ్యం ఇస్తామంటూ ప్రజలకు టోకెన్లు ఇవ్వడం మండల వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. బియ్యం లేనప్పుడు బయోమెట్రిక్ వేయించుకోవడం ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిటిసి భర్త నాగేంద్ర ఈ విషయంపై విచారణ జరిపి అవకతవకులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహశీల్దారు నాగభూషణకు వినతి పత్రం అందించారు. ఈ క్రమంలో తహశీల్దారు నాగభూషణంను వివరణ కోరగా శంకరగల్లు గ్రామంలో రేషన్ బియ్యం పంపిణీలో అవకతవకలు జరిగాయని మా దృష్టికి వచ్చిందని ఈ విషయంపై విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు.

# రైతులు ఈ క్రాప్ నమోదు చేసుకోండి

## - వ్యవసాయ అధికారి వీర నరేష్



ఈ క్రాస్ నమోదు చేస్తున్న ఏఓ వీర నరేష్

గుడిబండ, ఆగస్టు 16 ప్రభాతవార్త : గుడిబండ ఖరీఫ్-2023 సంవత్సరంలో పంట పెట్టినటు వంటి రైతులందరూ ఈక్రాప్ నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి వీర నరేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని ఉన్న రాళ్లపల్లి, ముత్తుకూరు, గుణేమోర్భగల్ పరిధిలో ఉన్న పంట పొలాలలో ఈ పంట నమోదు చేయడం జరిగిందని అలాగే మండలంలో పంటవేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని కోరారు. రైతులు వేసిన పంటను సర్వే నెంబర్ వారీగా రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకుని ఈ పంట నమోదు చేసుకోవాల్సిందిగా రైతులందరికీ తెలియజేస్తున్నామని ఈ పంట నమోదు చేసుకున్న వారికి మాత్రమే ప్రభుత్వ పతకాలు వర్తిస్తాయని రైతులకు తెలియజేశారు.

# టీడీపీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల వారికి భవిష్యత్తు గ్యారెంటి



బికె దంపతులకు గజమాల వేస్తున్న అభిమానులు



సూపర్ సిక్స్ మ్యానిఫెస్టో గురించి గ్రామస్తులకు తెలియజేస్తున్న బికె కమలమ్మ,సుబ్బరత్నమ్మ

రొద్దం, ఆగస్టు 16,ప్రభాతవార్త: సత్యసాయి జిల్లా అధ్యక్షుడు బికె పార్థసారధి టీడీపీని అధికారంలోకి తీసుకోస్తే ప్రభుత్వ పథకాలు పేద,మధ్య తరగతి కుటుంబాల చెంతకు చేరుతాయని భవిష్యత్తుకు గ్యారెంటీ అని సత్య సాయి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి పేర్కొన్నారు.మండల పరిధిలోని చోలేమరి గ్రామంలో సూపర్ సిక్స్‌లో భాగంగా మహాశక్తి మ్యానిఫెస్టోను టీడీపీ మహిళామణులు ప్రచారం నిర్వహించారు. మహానాడులో చంద్రబాబా నాయుడు రూపొందించిన మ్యానిఫెస్టోను మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి సతీమణి కమలమ్మ,పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారి ఎత్తున మహిళలు పాల్గొని మ్యానిఫెస్టోపై అవగాహన కల్పించారు.మహాశక్తి కరపత్రాలను గ్రామ ప్రజలకు అందజేస్తూ భవిష్యత్తులో టీడీపీతోనే పేద మధ్య తరగతి ప్రజలకు మేలు జరుగుతుందని తెలియజేశారు.ప్రతి కుటువబంలో చదువుకునే పిల్లలకు ఏడాదికి 15000 రూపాయలు,18 ఏళ్ల నిండిన అడబిడ్డలకు నెల నెల 1500 రూపాయలు,అంతేకాకుండా మహిళల కోసం సంవత్సరానికి మూడి గ్యాస్ సిలిండర్లు ఉచితం,ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఇవన్నీ కూడా ప్రజల అశీస్సులతో టీడీపీని అధికారంలోకి తీసుకోని వస్తే మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రొద్ద నరసింహులు,ఈ.చిన్నప్పయ్య, నరహరి,హరీష్, సనార్ధన్, నియోజకవర్గంలోనికమిటిలమహిళలు,గ్రామస్తులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న విద్యార్థి రాము కుటుంబానికి ఆర్థిక సహాయం

## - ప్రిన్సిపల్ విజయలక్ష్మి



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

రొద్దం,ఆగస్టు 16, ప్రభాతవార్త: కళాశాల యందు ఐ-సెట్ చదువుతున్న చిన్నకొడిపల్లి విద్యార్థి రాము గత శనివారం కడమలకుంట వద్ద ప్రమాదంనకు గురై,బెంగళూరులో చికిత్స పోందుతున్న రాముకు తోటి విద్యార్థులు,అధ్యాపకులు,నాన్ టీచింగ్ సిబ్బంది,ప్రిన్సిపల్ విజయలక్ష్మి నేతృత్వంలో రూ.25500 రూపాయలను సమకూర్చి కళాశాల యందు రాము తల్లికి నగదును అందజేశారు.ఆమెకు ధైర్యం చెప్పి,విద్యార్థి రాము తొందరగా కొలుకోవాలని కోరుకున్నారు.

# మరోదఫా జగన్ సిఎం కావాలని ఎమ్మెల్యేగా వైవిఆర్ కావాలంటూ పాదయాత్ర



పాదయాత్రను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్

గుత్తి, ఆగస్టు 16 ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో మరోదఫా జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని, ఎమ్మెల్యేగా వెంకటరామిరెడ్డి గెలవాలని ఆకాంక్షిస్తూ స్థానిక వైకాపా కార్యకర్తలు బుధవారం పాదయాత్ర చేపట్టారు. 21, 22, 14 వార్డుల ఇన్‌చార్జ్‌లు చెన్నాజీ, మున్నా, సునీల్‌కుమార్‌లు స్థానిక గాంధీచౌక్ నుండి గుంతకల్లు హజరత్ మస్తాన్‌వలి దర్గా వరకు చేపట్టిన పాదయాత్రను చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరాలు ప్రాంభించారు. ఈ సందర్భం గా మరోదఫా వైకాపా అధికారంలోకి రావాలని వారు ఆ కాక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షఫి, జిల్లా నాయకులు క్రషర్ మధుసూదన్‌రెడ్డి, కటిక అన్వర్, నూర్‌నాయక్, కౌన్సిలర్ వరదరాజులు, పుష్పావతి, రూపావతి, ఫరూక్, నజీర్, నరేష్, అశ్వరాముడు, సుచరితారెడ్డి, వెంకటరమణ, సులోచన, లక్ష్మీరాణి, నాయకులు రంగస్వామి, సుధాకర్, జీపు రమణ, అశ్వమారెన్న, అన్సర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింట ఓటు సర్వేపై పారదర్శకత్వంతో విధులు నిర్వర్తించాలి- ఆర్డిఓ తిప్పేనాయక్



సమావేశంలో పాల్గొన్న దృశ్యం

ధర్మవరం, ఆగస్టు 16,ప్రభాతవార్త: నియోజకవర్గంలోని ఇంటింటా ఓటు సర్వేపై బిఎల్వోలు పారదర్శకతతో విధులు నిర్వర్తించేలా, చర్యలు చేపడుతున్నామని ఆర్డిఓ తిప్పేనాయక్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ తిప్పేనాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ రాజకీయ గుర్తింపుపోందిన పార్టీలతో వారు సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డిఓ ఇంతవరకు ఇంటింట సర్వేలో వచ్చిన ప్రగతి వివరాలను వారు తెలియజేశారు.అనంతరం వారుమాట్లాడుతూ ఇప్పటివరకు నియోజకవర్గంలో 73శాతం ఇంటింటా ఓటుసర్వే పూర్తి కావడం జరిగిందన్నారు. ఇందులో 71,492 గృహాలను 2008 మంది బిఎల్వోలు విచారణ పూర్తి చేశారని తెలిపారు. అదేవిధంగా 1,71,228 మంది ఓటర్లను కూడా విచారణ పూర్తి చేశామని తెలిపారు.ఇంటింట సర్వేలో నియోజకవర్గ వ్యాప్తంగా 671 నమోదులకొరకు దరఖాస్తులు అయ్యాయని తెలిపారు.తదుపరి టీడీపీ పార్టీకి చెందిన వారు మాట్లాడుతూ వెరిఫికేషన్ పూర్తి అయిన తర్వత బిఎల్వోల వారిగా చేర్పులకోరకు,మార్పులు,తొలగింపుల కొరకు జాబితాను బిఎల్ఓలకు అందజేయాలని కోరారు.ఈకార్యక్రమంలో స్థానికతహశీల్దార్ యుగేశ్వరదేవి, డిప్యూటి ఎన్నికల తహశీల్దార్ అనిల్ కుమార్‌రెడ్డి,సిబ్బంది రాజ్‌కుమార్, వైసీపీ పార్టీ,బిజెపి,సిపిఎం,కాంగ్రెస్,టీడీపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డుపై డ్వాక్రా సభ్యుల నిరసన



డ్వాక్రా సంఘాల సభ్యులతో మాట్లాడుతున్న ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి

**యాడికి, ఆగస్టు 16 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని గాంధీ సర్కిల్‌లో నగరూరు గ్రామానికి చెందిన డ్వాక్రా సంఘాల మహిళలు తమకు న్యాయం చేయాలని కోరుతూ వాహనాల రాకపోకలను అడ్డుకుని రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. నగరూరు గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళా సంఘాల్లో ఉన్నతికి సంబంధించిన 4.60 లక్షల నిధులు పక్కదారి పట్టడం, సంబంధిత వార్త కథనాలు గత మూడు నెలల నుండి వార్త దినపత్రికలో ప్రచురితం కావడం పాఠకులకు విదితమే. స్నేహ, చైతన్య, కావేరి డ్వాక్రా మహిళా సంఘాల నుండి ఉన్నతి నిధులు దాదాపు 4.60 లక్షల రూపాయలు మహిళా సంఘాలు రుణాలుగా స్వీకరించి తిరిగి చెల్లించడం జరిగింది. అయితే అదే గ్రామానికి చెందిన ఈ నిధులు బ్యాంకులకు చెల్లించకుండా పక్కదారి మళ్లించినట్లు తెలిసింది. అయితే బ్యాంకు వారు తమకు నోటీసులు అందచేయడంతో సమస్య ఇది మొదటికి వచ్చినట్లు డ్వాక్రా సంఘాల సభ్యులు వాపోయారు. అందుకొరకే తాము రోడ్డుపై బైటాయించినట్లు విలేకరుల ముందు తమ గోడును వెల్లబోసుకున్నారు. సమాచారం అందుకున్న ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తన సిబ్బందితో హుటావుటిన అక్కడికి చేరుకుని సభ్యులతో మాట్లాడారు. తమకు తగు న్యాయం చేస్తామని హామి ఇవ్వడంతో అక్కడి నుండి వారు వెళ్లిపోయారు.

## ఎరువుల బస్తాలు సీజ్

**యాడికి, ఆగస్టు 16 ప్రభాతవార్త**



ఎరువులను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

మండలంలోని రాయల చెరువు గ్రామంలోని సంకల్పం రిటైల్ స్టోర్‌లో బుధవారం 19-19-19 ఎరువుల బస్తాలను సీజ్ చేసినట్లు మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాష తెలిపారు. బస్తాలపై వ్రాసిన సమాచారం బస్తాల్లో వున్న ఎరువు ఒకటి కాదని రికార్డులను పరిశీలించి సంబంధిత ఎరువులను సీజ్ చేసి ఏసి కోర్టుకు సమర్పించినట్లు వ్యవసాయాధికారి తెలిపారు. ఎరువుల విలువ దాదాపు 50 వేల రూపాయల వరకు వుంటుందన్నారు. తదుపరి ఆదేశాల నిమిత్తం సంబంధిత ఎరువులను వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో భద్రపరిచినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు



**తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 16 ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమావాస్యను పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. శ్రీరాజ రాజేశ్వరిదేవి అమ్మవారికి మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మలు కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించారు. అదే విధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

## యువతి ఆత్మహత్య

**యల్లనూరు, ఆగస్టు 16 ప్రభాతవార్త**



మృతి చెందిన యువతి

మండలంలోని పెద్దమల్లేపల్లి గ్రామానికి చెందిన ఓ యువతి ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన రామాంజినేయులు, సావిత్రి దంపతులకు ముగ్గురు పిల్లలు వున్నారు. వీరిలో ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి. ఇందులో పెద్దమ్మాయికి, అబ్బాయికి వివాహం అయింది. యువతి ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి వివరాలు ఆరా తీశారు.

## ఏపీఎంసీ పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించిన మంత్రి నాగేంద్ర



బళ్లారి ఏపీఎంసీ ప్రాంగణంలో నూతన పోలీస్‌స్టేషన్ భవనాన్ని ప్రారంభిస్తున్న జిల్లా మంత్రి బి.నాగేంద్ర, ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, మేయర్ త్రివేణిలు ఉన్నారు.

**బళ్లారి, ఆగస్టు16, ప్రభాతవార్త**

నగరంలోని ఏపీఎంసీ మార్కెట్ కమిటీ ఆవరణలో రూ.2.80 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన పోలీస్‌స్టేషన్ భవనాన్ని రాష్ట్ర యువజన సేవలు, క్రీడాశాఖ మంత్రి, ఎస్టీవర్గాల సంక్షేమశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంలో మాట్లాడిన ఆయన, శాంతిభద్రతలను కాపాడడంలో సమాజంలో ప్రజలకు రక్షణ కల్పించడంలో పోలీసుశాఖ అందిస్తున్న సేవలు మహత్తరమైనవని, సార్వజనికుల పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తున్న పోలీసుల సేవ అభినందనీయమని పేర్కొన్నారు. ఏపీఎంసీలో అనేక రోజులుగా సొంత కట్టడం లేకపోవడంతో అద్దె భవనంలో పోలీస్‌స్టేషన్‌ను నిర్వహించాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ సమస్య తీరిందని, సొంత భవనంతో పోలీస్‌స్టేషన్ ప్రారంభమయ్యిందని, ఏపీఎంసీలో రైతుల పంట ఉత్పత్తులు చోరీకి గురిగాకుండా, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఏపీఎంసీ పోలీసులు నిరంతరం నిఘా వేసి ఉంటారని చెప్పారు. బళ్లారి ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి మాట్లాడుతూ సొంత భవనాలు లేని పోలీస్‌స్టేషన్‌ల వివరాలు తనకు తెలిపితే ఎమ్మెల్యే కోటా నిధులతో మరిన్ని ప్రభుత్వపు వివిధ గ్రాంట్ల కింద నుంచి కూడా నిధులు మంజూరు చేసి పోలీస్‌స్టేషన్ భవనాలు నిర్మించేందుకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో మహానగరపాలికె మేయర్ డి.త్రివేణి, ఉప మేయర్ జానకి, స్థానిక కార్పొరేటర్ పద్మరోజ, బళ్లారి ఐజీపీ లోకేష్‌కుమార్, జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్‌మిశ్రా, జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్‌బండారు, జెడ్పీ సీఈఓ రాహుల్‌శరణప్ప సంకనూరు, అసిస్టెంట్ కమిషనర్ హేమంత్‌కుమార్, ఏడీసీ మహ్మద్‌జుబేరా, ఏఎస్పీ ఎం.ఏ.నటరాజ్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బళ్లారి జిల్లా సమగ్రాభివృద్ధికి మేము కట్టుబడి ఉన్నాం

- జిల్లా మంత్రి బి.నాగేంద్ర
- బళ్లారిలో జీన్స్ పార్కు స్థాపన... త్వరలో అంతర్జాతీయ విమానాశ్రయం - పోలీస్ కళ్యాణ మండపం



విమ్స్ మైదానంలో జాతీయ పతాకావిష్కరణ అనంతరం పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న జిల్లా మంత్రి బి.నాగేంద్ర

**బళ్లారి, ఆగస్టు16, ప్రభాతవార్త**

జిల్లా సర్వతోముఖాభివృద్ధికి నాలుగు తాలూకాల్లో కాంగ్రెస్ నుంచి ఎంపికైన ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా శ్రమిస్తామని జిల్లా మంత్రి బి.నాగేంద్ర తెలిపారు. నగరంలోని విమ్స్ మైదానంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకావిష్కరణ అనంతరం పత్రికాగోష్టిలో మాట్లాడిన మంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో తమ ప్రభుత్వం ప్రకటించిన అన్ని యోజనలు చిట్టచివరి లబ్ధిదారులకు చేరేలా జారీలోకి తీసుకొస్తామని, బాధిత ప్రజల పరంగా కార్యం నిర్వహించడం తమ ధ్యేయమని వెల్లడించారు. నాలుగు తాలూకాల్లో ఎమ్మెల్యేలుగా గెలిచిన తామంతా ఏకాభిప్రాయంతోనే అభివృద్ధివైపు అడుగులు వేస్తామని, మాలో ఎటువంటి బేధాభిప్రాయాలులేవని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అధికారులు తమ పనితీరులో అలసత్వం కనిపిస్తే నిర్దాక్షిణంగా చర్యలు తీసుకుంటామని తెలిపిన మంత్రి, జిల్లాలో లాంగ్‌స్టాండ్ అధికారులు ఉంటే తప్పనిసరిగా వారిని బదిలీకి సిఫారసు చేస్తామని, వారి పనితీరులో లోపదోషాలు ఉంటే ఏమాత్రం ఉపేక్షించేదిలేదని చెప్పారు. జిల్లాలో ఉపాధ్యాయుల కోసం జిల్లా కేంద్రంలో గురుభవనం నిర్మిస్తున్నట్లు తెలిపిన మంత్రి, ఇప్పటికే కొన్ని సంవత్సరాలుగా గురుభవనం స్థాపన వాయిదా పడుతూ వస్తున్నదని, ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఈ భవనాన్ని నిర్మించి ఉపాధ్యాయులకు కానుకగా అందజేస్తామని చెప్పారు. ప్రతి పల్లెలోనూ ప్రభుత్వ పాఠశాలలు మెరుగైన విద్యాబోధనలు అందజేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు, ఈ నేపథ్యంలో పాఠశాలల పున:అభివృద్ధి చేపట్టినట్లు, విద్యకు ప్రముఖ ప్రాధాన్యం ఇస్తున్నట్లు, ఏ ఒక్క విద్యార్థి పాఠశాల వదలకుండా చూసేలా అధికారులకు గట్టి సూచనలు చేస్తామని చెప్పారు. చదువుమానేసిన పిల్లల్ని తిరిగి పాఠశాలకు చేర్పించి వారికి విద్యాభ్యాసం కొనసాగేలా చూస్తామని చెప్పారు. రాష్ట్రంలో విద్యా ర్యాంకింగ్‌లో వెనకబడి ఉన్నామని, ముమ్మందు దశలవారీగా శైక్షణికంగా అభివృద్ధి చెందేందుకు ప్రామాణిక ప్రయత్నం చేస్తామని చెప్పారు. బళ్లారిలో జీన్స్ పార్కు(అపరల్ పార్కు)ను స్థాపించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపిన మంత్రి నాగేంద్ర, రాహుల్‌గాంధీ సూచన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రూ.5 వేల కోట్లు నిధులు బళ్లారి జీన్స్ పార్కు స్థాపనకు కేటాయించారు. త్వరలో బళ్లారిలో బృహత్ జీన్స్ పార్కు స్థాపన జరుగుతుందని, రా మెటీరియల్ మొదలుకొని జీన్స్ ఫ్యాంట్లు, జీన్స్ ఆధారిత దుస్తులు తయారీ మొత్తం బళ్లారిలోనే జరిగి, బళ్లారి నుంచి దేశ విదేశాలకు ఎగుమతి చేయడం ద్వారా జీన్స్ పరిశ్రమపై ఆధారపడి ఉన్న కార్మికులకు వారి కుటుంబాలకు భద్రత కల్పించే దిశలో ఈ జీన్స్ పార్కు స్థాపన సిద్ధమవుతున్నదని, ఇప్పటికే ఇందుకు సంబంధించి రూపురేఖలు సిద్ధం చేసే కార్యం జరుగుతున్నదన్నారు. అలాగే బళ్లారిలో మిరపకాయల మార్కెట్‌ను ప్రారంభిస్తున్నట్లు, ఇప్పటివరకు మిరపకాయల మార్కెట్ బ్యాడిగలో ఉండేది, రైతులకు మిరప పంట ఉత్పత్తులు తీసుకెళ్లి విక్రయించడం భారంగా ఉండేదని, ఈ సమస్యను తీర్చేందుకు బళ్లారిలోనే గ్రీన్ చిల్లీ మార్కెట్ ప్రారంభమవుతుందన్నారు. అలాగే బళ్లారి-మోకా రోడ్డులో వచ్చే విమానాశ్రయంను త్వరలోనే ప్రారంభిస్తామని, ఇందుకోసం కొంత స్థల వివాదం సమస్య ఉన్నదని, దీనిని త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపిన మంత్రి, విమానాశ్రయంలో 3.50 కి.మీ. పొడవున రన్‌వే ఏర్పాటు చేస్తున్నట్లు, బోయింగ్ విమానంలాంటివి ఈ రన్‌వేపై సంచరించేలా విమానాశ్రయం రూపొందిస్తున్నట్లు, వివిధ కంపెనీల విమానాలు ఇక్కడే నిలుపుకునే వ్యవస్థ కూడా సిద్ధం చేస్తున్నట్లు మంత్రి నాగేంద్ర తెలిపారు. పత్రికాగోష్టిలో బళ్లారి ఎమ్మెల్యే నారాభరత్‌రెడ్డి, జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా, మేయర్ త్రివేణి, ఉపమేయర్ జానకి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి ఇంట్లో చోరీ

- 26 తులాల బంగారం, రూ 3 లక్షల నగదు అపహరించికు వెళ్లిన దుండగులు



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డిఎస్పీ

**ఓబుళదేవరచెరువు, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండల పరిధిలోని పగడాలవారిపల్లికి చెందిన మాజీ ఎంపిటిసి గురుకులం శ్రీనివాసరెడ్డి ఇంట్లోకి బుధవారం తెల్లవారుజామున దొంగలు ప్రవేశించి 26 తులాల బంగారం, రూ 3 లక్షల నగదు దోచుకువెళ్లారు. ఇందుకు సంబంధించి సిఐ రాజేంద్రయాదవ్, ఎస్పై గోపి తెలిపిన వివరాల మేరకు శ్రీనివాసరెడ్డి ఇంటికి తాళం వేసి సొంత పనిమీద చిలమత్తూరు మండలం సోమగట్టకు వెళ్లాడన్నారు. ఇంట్లో ఎవరూ లేరని తెలుసుకున్న దుండగులు ఇనుప గ్రిల్ డోర్‌ను మెండి సునాయసంగా ఉడ్‌డోర్‌ను తెరచి ఇంట్లోకి ప్రవేశించారన్నారు. బీరువాను తెరచి అందులో ఉన్న రూ 3లక్షల నగదుతో పాటు, 26 తులాల బంగారు ఆభరణాలు తీసువెళ్లారన్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. సంఘటనా స్థలాన్ని క్లూస్‌టీం బృందం పరిశీలించి కారణాలను అన్వేషించారు. పుట్టపర్తి డిఎస్పీ వాసుదేవన్, సిఐ రాజేంద్రయాదవ్‌లు చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొనండి



తెదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప

**గుడిబండ, ఆగస్టు 16 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుణేమోరుబాగల్ పంఆచియతీలో పదవ వార్డు ఆచార్య పాళ్యం గ్రామంలో ఎన్నికలు ప్రచారంలో పాల్గొనాలని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను మండల అధ్యక్షులు మద్దెనకుంటప్ప కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 17వ తేదిన గురువారం ఉదయం 10 గంటలకు గుణేమోరుబాగలు పంచాయితీలో పదవ వార్డు ఆచార్య పాళ్యంలో ఎన్నికలప్రచారం కోసం తెలుగుదేశం పార్టీ మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి, తేదేపా రాష్ట్ర కార్యదర్శి డా.శ్రీనివాస్ మూర్తి, మడకశిర నియోజకవర్గం పరిశీలకులు పార్ధసారధిరెడ్డి హాజరవుతున్నారని కావున తెలుగుదేశం పార్టీ గురించి ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు,జిల్లా నియోజకవర్గ, మండల అనుబంధ సంఘాల నాయకులు తెలుగుదేశం పార్టీ సీనిర్ నాయకులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ హాజరు కావాల్సిందిగా కోరుతున్నామని అన్నారు.

## సాగుచేస్తున్న రైతుల పేరిట ఇనామ్ భూముల పట్టాలు

- ఇనామ్ రద్దు అభియాన్‌లో బళ్లారి జిల్లా రాష్ట్రంలోనే ప్రథమం ; అసిస్టెంట్ కమిషనర్ హేమంత్‌కుమార్

**బళ్లారి, ఆగస్టు16, ప్రభాతవార్త**



మాట్లాడుతున్న బళ్లారి అసిస్టెంట్ కమిషనర్ హేమంత్‌కుమార్

దశాబ్దాల తరబడి రైతులు సాగు చేసుకుంటున్న ఇనామ్ భూములను అధీకృతంగా ఫారం-2 మంజూరు చేసి రైతుల పేరిట పక్కా పట్టాలుగా మార్చి పంపిణీ చేస్తున్నట్లు బళ్లారి అసిస్టెంట్ కమిషనర్ హేమంత్‌కుమార్ తెలిపారు. నూతన జిల్లా పాలక భవనంలో బుధవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రభుత్వం జారీలోకి తీసుకొచ్చిన ఇనామ్ రద్దు అభియాన్‌ను రాష్ట్రంలో ప్రథమంగా బళ్లారి జిల్లాలో పూర్తిస్థాయిలో అమలులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. దశాబ్దాల తరబడి ఇనామ్ భూములు సాగుచేసుకొని జీవనం సాగిస్తున్న రైతులు పంటలు తప్పా ఇతర ఎటువంటి వ్యవహారాలకు ఇనామ్ భూముల నుంచి ప్రయోజనం ఉండేది కాదు. అయితే ఇప్పుడు వారి పేరిట ప్రభుత్వం పట్టాలు చేసి పంపిణీ చేస్తుండడంతో ఇతరత్రా వ్యవహారాలకు ఈ భూములకు విలువ కలుగుతుందన్నారు. ఇప్పటికే ఇనామ్ భూములు సాగుబడి చేస్తున్న రైతుల నుంచి 11,634 అర్జీలు రాగా జిల్లాలోని ఐదు తాలూకాల్లో ఇప్పటివరకు 3,264 అర్జీలు పరిష్కృతం చేసి అర్జీల రైతులకు పక్కా పట్టాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. బ్రిటీష్ వారి పాలనలో, మహారాజుల కాలంలో ఇనామ్ భూములుగా గుర్తించబడిన భూములను తరతరాలుగా సాగుబడి చేస్తున్న రైతులకు ఎంతగానో ఈ అభియాన్ కింద పక్కా పట్టాలు చేసి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. కాలం నంబర్ 06లో రెవెన్యూ రికార్డుల్లో ఇనామ్ భూములుగా గుర్తించబడిన భూములకు వాటిని సాగుచేసే రైతులకు సర్వహక్కులు కల్పించడం ఇనామ్ రద్దు అభియాన్ ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. 1978లో ప్రభుత్వం ఇనామ్ రద్దు చట్టం జారీలోకి తీసుకొచ్చినట్లు, 1988లో అర్జీలు పెట్టుకున్న రైతులకు ఇనామ్ రద్దు చేసినా అనేకమంది భూములు అలాగే ఉండడంతో మళ్లీ ప్రభుత్వం అర్జీల స్వీకరణకు గత జనవరి 27వ తేదీ వరకు అవకాశం ఇచ్చింది. ఆ సమయంలో జిల్లాలో 11,634 అర్జీలు వచ్చాయి. వాటిల్లో 3,264 అర్జీలు పరిష్కృతమైనట్లు వివరించారు. ఇనామ్ రద్దుకు రైతులెవరూ మధ్యవర్తుల్ని ఆశ్రయించడం, డబ్బులు ఇవ్వడంలాంటివి చేయకూడదని, కేవలం ప్రభుత్వపు నామమాత్రపు ఫీజు చెల్లించి పట్టాలు తీసుకొని వెళ్లవచ్చునని తెలిపారు. వ్యక్తి ఇనామ్‌ను రెవెన్యూశాఖ నుంచి నిర్వహిస్తున్నట్లు, దేవదాయ ఇనాం భూముల రద్దుకు సంబంధించి ట్రిబ్యునల్ తీర్మానం మేరకు జరుగుతుందని తెలిపిన అధికారి 1974 నుంచి సాగు చేసుకుంటున్న వారికి మాత్రం పట్టాలు ఇస్తున్నామన్నారు. దేవదాయ ఇనామ్ భూములు పట్టాలు పొందినా 15 సంవత్సరాల వరకు వాటిని విక్రయించకూడదన్న నిబంధన ఉంటుందని, దేవదాయ ఇనామ్ రద్దు కోరి 286 అర్జీలు వచ్చాయని తెలిపారు. గత సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా జిల్లాలో ఆర్టికల్ 371జే ప్రమాణ పత్రాలు ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, కాలేజీల నుంచి నేరుగా 6,900 అర్జీలు పొంది ఇస్తున్నట్లు, ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. గత సంవత్సరం ప్రయివేట్ కాలేజీల విద్యార్థులకు కూడా హైదరాబాద్-కర్ణాటక 371జే సర్టిఫికెట్లు ఇచ్చినట్లు, అయితే ప్రయివేట్ కాలేజీల యాజమాన్యాలు అవసరమైన దాఖలాలు ఇవ్వడంలో ఆలస్యం చేసినందున ఈ సంవత్సరం సర్టిఫికెట్ల మంజూరు కొనసాగలేదని చెప్పారు. ఇప్పటికైనా వారు అవసరమైన దాఖలాలతో సంప్రదిస్తే పరిశీలన చేసి ఆ మేరకు ప్రమాణ పత్రాలు అందజేస్తామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా వయోవృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు పంపిణీ చేసే వివిధ పెన్షన్ల విడుదలలో జాప్యం జరగలేదని, కొన్ని అవకతవకల కారణంగా 3,500 వేతనాలు పొందే వారిని సస్పెన్షన్‌లో ఉంచినట్లు, వాటిని పరిశీలించి తిరిగి మంజూరు చేసినట్లు, ప్రస్తుతం కేవలం 70 మందివి మాత్రం పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు.

## అభివృద్ధి పథం వైపు బళ్లారి జిల్లా అడుగులు వేస్తుంది

- 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా మంత్రి బి.నాగేంద్ర



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రసంగిస్తున్న జిల్లా మంత్రి బి.నాగేంద్ర



ప్రొబేషనరీ డీయస్పీ ఉమాదేవిని జ్ఞాపిక అందజేస్తున్న మంత్రి బి.నాగేంద్ర

**బళ్లారి, ఆగస్టు16, ప్రభాతవార్త**

బళ్లారిలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. నగరంలోని విమ్స్ మైదానంలో రాష్ట్ర యువజనసేవలు, క్రీడాశాఖ, ఎస్టీ వర్గాల సంక్షేమశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నగర పోలీసు బృందాలు, వివిధ పాఠశాలల విద్యార్థులతో జరిగిన మార్చ్ ఫాస్ట్‌ను వీక్షించి, సైనిక వందనం స్వీకరించి స్వాతంత్ర్య దినోత్సవ సందేశ ప్రసంగం చేశారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో మహత్తర పాత్రను నిర్వహించిన బళ్లారి జిల్లా నేడు అభివృద్ధి పథం వైపు అడుగులు వేస్తోందని, వివిధ ప్రభుత్వశాఖల యోజనలు సక్రమంగా అమలులోకి తీసుకురావడం ద్వారా సర్వతోముఖాభివృద్ధితో ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నట్లు వెల్లడించారు. జిల్లా భౌగోళిక విస్తీర్ణత 4,00,043 హెక్టార్లు కాగా, ఇందులో వ్యవసాయ సాగుక్షేత్రం 2,78,227 హెక్టార్లుగా ఉంది. ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ పంటల క్షేత్రం 64,953 హెక్టార్లు కాగా, వర్షాధార పంటల విస్తీర్ణం 1,08,943 హెక్టార్లు నీరావరి ప్రాంతం ఉంది. వ్యవసాయం ప్రధానంగా ఉన్న జిల్లాలో పారిశ్రామికంగా బృహత్ పరిశ్రమలతో మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రి నాగేంద్ర వెల్లడించారు. జిల్లా ఖనిజ నిధితో ఇప్పటివరకు రూ.2270.46 కోట్లతో జిల్లాలోని ఆయా తాలూకాల్లో నిర్దేశించిన అభివృద్ధి కార్యాలను చేపట్టినట్లు, ఇప్పటివరకు ఆరు క్రియా యోజనల్లో పనులకు మొత్తం రూ.1593.68 కోట్లకు ఆమోదం తెలిపి మొత్తం 1407 పనులను చేపట్టినట్లు, ఇందుకోసం రూ.597.93 కోట్లు ఖర్చు చేసినట్లు, ఇప్పటివరకు 989 పనులు పూర్తి కాగా, 169 పనులు ప్రగతిదశలో ఉన్నట్లు, 77 పనులు టెండర్ దశలో ఉన్నట్లు చెప్పారు. ఆమోదింపబడిన క్రియాశీలక యోజనల్లో ఆరోగ్యరంగానికి రూ.200.01 కోట్లు, తాగునీటికి రూ.383.00 కోట్లు, విద్యారంగం అభివృద్ధికి రూ.247.80 కోట్లు, మౌలిక సౌకర్యాలకు రూ.448.14 కోట్లు, నీరావరి, నైర్మల్య రంగానికి రూ.147.07 కోట్లు, మహిళలు, పిల్లల అభివృద్ధి, దివ్యాంగులు, సీనియర్ సిటీజన్ల అభివృద్ధి, కౌశల్యాభివృద్ధి, పరిసర రక్షణ తదితర రంగాలకు కలిపి మొత్తం రూ.167.53 కోట్లతో వివిధ పనులను ఆమోదించి అమలు జరుపుతున్నట్లు వివరించారు. కంప్లీ, కురుగోడు తాలూకా కేంద్రాల్లో రూ.40 కోట్ల వ్యయంతో వంద పడకల ఆస్పత్రులు నిర్మిస్తున్నట్లు, మిగిలిన ఆస్పత్రులకు ఉన్నతస్థాయిలో వైద్యకీయ ఉపకరణాల సౌలభ్యం, అంబులెన్స్ వాహనాల కేటాయింపు, సంగనకల్ ఎస్‌టీపీ అప్‌గ్రేడ్, బళ్లారి నగరంలో ఆరోగ్యసౌధ నిర్మాణం, వివిధ స్కూళ్లు, కాలేజీల అభివృద్ధి, సండూరు తాలూకాలో బహుగ్రామాల తాగునీటి యోజనలు అమలుపరచడం జరిగిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు గ్యారెంటీ యోజనల ఆచరణ జిల్లావ్యాప్తంగా చేపట్టినట్లు, మహిళల నుంచి మంచి స్పందన లభించిందని, ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 3,03,790 రేషన్‌కార్డుదారుల్లో మొత్తం 2,60,000 లబ్ధిదారులుగా గృహలక్ష్మి యోజన కింద పేర్లు నమోదు చేసుకున్నట్లు వివరించారు. శక్తి యోజన కింద మహిళలు ఇప్పటివరకు 5,71,000 ఉచితంగ బస్సుల్లో ప్రయాణం చేశారన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను పొందేందుకు జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు గృహజ్యోతి యోజన కింద 2,26,272 మంది లబ్ధిదారులు పేర్లను నమోదు చేసుకున్నారని వివరించారు. జిల్లాలో క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపిన మంత్రి, రూ.2 కోట్ల వ్యయంతో హాకీ టర్ఫ్ నిర్మాణంతో పాటు రూ.2 కోట్లతో అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్ నిర్మాణం చేసినట్లు, ఎస్టీ వర్గాల సంక్షేమానికి అనేక రుణయోజనలు కల్పించినట్లు, ఇప్పటికే వాటి ప్రయోజనం లబ్ధిదారులు పొందినట్లు వివరించారు. ఈ సందర్భంలో స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, మేయర్ డి.త్రివేణి, జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్‌మిశ్రా, జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్‌బండారు, ఐజీపీ లోకేష్‌కుమార్, జెడ్పీ సీఈఓ రాహుల్‌శరణప్పసంకనూరు, అసిస్టెంట్ కమిషనర్ హేమంత్‌కుమార్, ఏడీసీ మహ్మద్‌జుబేర్, మహానగరపాలికె కమిషనర్ రుద్రేష్‌లతో పాటు స్థానిక సంస్థల ప్రతినిధులు, పాలికె కార్పొరేటర్లు, అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నెరమెట్ల పంచాయతీ 7వ వార్డు స్థానం ఎన్నిక ఏకగ్రీవం

-హరిజన తలారి సుంకమ్మకు ధృవీకరణ పత్రం అందించిన ఈఓఆర్‌డీ



ఏకగ్రీవంగా ఎన్నికైన హరిజన తలారి సుంకమ్మకు ధృవీకరణ పత్రాన్ని అందిస్తున్న ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి.

**ఉరవకొండ, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని నెరమెట్ల గ్రామ పంచాయతీ 7వ వార్డు స్థానం ఎన్నిక ఏకగ్రీవమైంది. పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు సభ్యురాలు హరిజన తలారి సుంకమ్మకు ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి ధృవీకరణ పత్రం అందజేశారు.

పంచాయతీ వార్డు సభ్యుడిగావున్న హెచ్.టి.గోపి మరణించడంతో ఆ స్థానానికి ఎన్నిక అనివార్యమైందన్నారు. ఎస్సీ జనరల్‌కు రిజర్వు చేయబడిన వార్డు స్థానానికి ఈనెల 8వ తేదీ నుండి 10 వరకు నామినేషన్ల స్వీకరణ జరుగగా రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. 11న నామినేషన్ల పరిశీలనలో టీడీపీ మద్దతుదారు నామినేషన్ వివిధ కారణాలతో తిరస్కరణకు గురికావడంతో హరిజన తలారి సుంకమ్మ ఎన్నిక ఏకగ్రీవమైంది.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, నెరమెట్ల సర్పంచ్ బి.యోగేంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వి.మహేష్ ఉన్నారు.

## పంట కోత ప్రయోగంపై శిక్షణ కార్యక్రమం



పంట కోత గురించి వివరిస్తున్న దృశ్యం

**ధర్మవరం, ఆగస్టు 16, ప్రభాత వార్త:** సాగు చేసిన రైతులు అందరూ పంట నమోదు చేసుకోవాలని ఏడిఏ కృష్ణయ్య సూచించారు. బుధవారం మవడల పరిధిలోని పోతుకుంట రైతు భరోసా కేంద్రం నందు రైతు భరోసా సిబ్బందికి మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ కృష్ణయ్య సబ్బందికి పంటల్లో పంట కోత ప్రయోగం చేసే పద్దతులను వివరించారు. ఖరీఫ్ 2023 సంబంధించి పంటలు సాగు చేసిన రైతులు అ ందరికీ పంట నమోదు చేయవలసిందిగా రైతుభరోసాసిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో డివైఎస్ఓ గోపాల్, ఏఎస్ఓ రామకృష్ణ మండల వ్వవసాయ అధికారి ముస్తఫా పాల్గొన్నారు.

## వార్డు మెంబరును అత్యదిక మోజారిటితో గెలపించండి



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**అమరాపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త:** మండల పరిధిలో నిద్రగట్ట గ్రామ పంచాయతీ నందు నాలుగవ వార్డు ఉప ఎన్నికల్లో టీడీపీ పార్టీ తరుపున వార్డు మెంబర అభ్యర్తిగా పోటీ చేసిన కెంచెమ్మను అత్యదిక మోజారిటితో గెలపించాలని మడకశిర నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి కోరారు. బుధవారం నిద్రగట్ట గ్రామం నందు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించి కెంచమ్మ తరుపున గుండుమల తిప్పేస్వామితో పాటు మడకశిర నియోజకవర్గ ఎన్నికల సరిశీలకులు పార్థసారథిరెడ్డి, డాక్టర్ శ్రీనివాసమూర్తి, మండల కన్వీనర్ గణేష్, జిల్లా కార్యదర్శి నరసింహమూర్తి, శివరుద్రప్ప, ఎస్సి సెల్ నియోజకవర్గ జయకుమార్, సర్పంచ్ లోకేష్, మండల ప్రధాన కార్యదర్శి సయరామప్ప, మాజీ ఎంపిపిలు కృష్ణమూర్తి, రామిరెడ్డిలు, మల్లికార్జున, మంజునాథ్, డాక్టర్ కృష్ణమూర్తి, నవీన్, దాదాపీర్, హనుమంతరాయ, రామకృష్ణ పాల్గొన్నారు.

# దిగ్గజ ఫుట్‌బాల్ ఆటగాడు హబీబ్ కన్నుమూత



**హైదరాబాద్:** భారత ఫుట్‌బాల్ దిగ్గజంగా పేరున్న క్రీడాకారుడు అర్జున అవార్డుగ్రహీత మహ్మద్ హబీబ్ కన్నుమూసారు. నగరానికి చెందిన 74 ఏళ్ల హబీబ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కొన్నేళ్లనుంచి డిమెన్షియా, పార్కిన్సన్స్ సిండ్రోమ్‌తోపాటు వయసురీత్యా వచ్చే అనారోగ్యసమస్యలతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య ముగ్గురు కుమార్తెలున్నారు. 1949 జులై 17న హైదరాబాద్‌లోజనిక్మంచిన హబీబ్ ఫార్వర్డ్ ఆటగాడిగా భారత్‌కు ఆడారు. 1970 బ్యాంకాక్ ఆసియా క్రీడల్లో కాంస్యం గెలిచిన భారత జట్టులో ఆయన ఉన్నారు. మరొక హైదరాబాద్ ప్లేయర్ సయ్యద్‌నయీముద్దీన్ కెప్టెన్‌గాఉన్నారు. దేశంలో తొలి ప్రొఫెషనల్ ఫుట్‌బాలర్‌గా హబీబ్ పేరు తెచ్చుకున్నారు. 1965 నుంచి 1976 మధ్యకాలంలో టీమిండియాలోకొనసాగారు. అత్యుత్తమ మిడ్‌ఫీల్డర్‌గా పేరు సాధించారు. 1980లో కేంద్రం ఆయనను అర్జున అవార్డుతో సత్కరించింది. హబీబ్‌కు కోల్‌కత్తాలో మంచి ఫ్యాన్స్ ఉన్నారు. 1978లో మోహన్‌బగాన్‌జట్టు తరపున క్లబ్‌ఫుట్‌బాల్‌కు తొలిసారి ఆడారు. 1969లో సంతోష్‌ట్రోఫీలో బెంగాల్ తరపున ఆయన బరిలోకి దిగారు. ఈస్ట్‌బెంగాల్, మోహన్‌బగాన్, మహ్మడాన్ స్పోర్టింగ్ క్లబ్‌ల తరపున ఆడారు. కెరీర్‌ముగిసే సమయంలో అంతర్జాతీయ దిగ్గజం పీలే తనను కౌగలించుకుని శుభాకాంక్షలు తెలిపిన అంశాన్ని ఆయన ఎప్పటికీ మరిచిపోలేదు. ప్లేయర్‌గానే కాకుండా కోచ్‌గా కూడా సేవలందించారు. రిటైర్ అయ్యాకా టాటాఫుట్‌బాల్ అకాడమీకి భారతఫుట్‌బాల్‌సంఘానికి చెందిన అకాడమీకి కోచ్‌గా ఉంటూ అనేకమందిని తీర్చిదిద్దారు.

# ఐర్లాండ్ సిరీస్‌కు బుమ్రా టీమ్ రెడీ



**న్యూఢిల్లీ:** ఐర్లాండ్‌తో ఈనెల 18నుంచి జరిగే మూడు టి20ల సిరీస్‌కు జస్‌ప్రీత్‌బుమ్రా కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఆసియాకప్, వన్డేప్రపంచకప్ వంటి టోర్నీల ముందు పొట్టిఫార్మాట్ ఎందుకు అనే సందేహం వస్తోంది. అయితే ఈసిరీస్‌ను భారత జట్టు తన ప్రయోగాలకు వేదికచేసుకుంది. కొందరి ఫిట్‌నెస్‌ను పరీక్షించుకోడానికిసైతం ఉపయోగిస్తోంది. ఆసియాగేమ్స్‌లో పాల్గొనే రుతురాజ్‌గైక్వాడ్ నేతృత్వంలోని జట్టుసభ్యులకు మరింత అనుభవం వచ్చేందుకు ఈ సిరీస్ సహాయపడుతోంది. ఏడాది తర్వాత గ్రౌండ్‌లోకి వస్తున్న బుమ్రాకు ఐర్లాండ్ టి20 సిరీస్‌కు కెప్టెన్సీ అప్పగించారు. ఫిట్‌నెస్ నిరూపించుకునేందుకు ఇదే సరైన వేదిక అని చెప్పాలి. మరో పేసర్ ప్రసిద్‌కృష్ణ కూడా ఐర్లాండ్‌తో సిరీస్‌కుఎంపికైన సంగతి తెలిసిందే. ఆతడూ తన సత్తానునిరూపించుకుంటే ఆసియాకప్ సహా వనేడ ప్రపంచకప్‌జట్టులోకి ఎంట్రీ ఇచ్చేందుకు ఛాన్స్ ఉంటుంది. విండీస్ సిరీస్‌లో మెప్పించలేకపోయిన సంజూశాంసన్‌కు ఈసిరీస్ మరో ఛాన్స్‌గా వచ్చింది. ఐర్లాండ్‌లో టీమిండియా మూడుసార్లుపర్యటించింది. 2018లో విరాట్‌కోహ్లీనాయకత్వంలో రెండు టి20ల్లో ఐర్లాండ్‌తోపోటీపడింది. రెండింటా భారత్ గెలిచింది. తర్వాత 2022లో హార్దిక్ పాండ్యతో రెండు టి20లు ఆడింది. అక్కడకూడా భారత్‌దే విజయం. ఇపుడు బుమ్రా కెప్టెన్సీలో బరిలోకి దిగుతోంది. ముందు 2009 టి20 ప్రపంచకప్‌లో రెండుజట్లు తలపడ్డాయి. అక్కడా గెలుపు భారత్‌దే అయితే ఐర్లాతండ్‌ఓడినంతమాత్రన తక్కువగా అంచనావేయలేం. టి20ల్లో భారత్‌పైనే 221/5 భారీ స్కోరు సాధించింది.

# సూపర్‌ఫామ్‌లో ఉన్న పృథ్వీషాకు గాయం



**న్యూఢిల్లీ:** టీమిండియా యువ ఓపెనర్ నార్తంప్టన్‌షైర్ స్టార్ క్రికెటర్‌పృథ్వీషా రాయల్ లండన్ వన్డేకప్ 2023నుంచి అర్థాంతరంగా బయటికి రావాల్సి వచ్చింది. టోర్నీలో విధ్వంసకర డబుల్‌సెంచరీతోపాటు సుడిగాలిసెంచరీచేసి భీకరఫామ్‌లో ఉండిన షా డర్హమ్‌తోజరిగినమ్యాచ్ సందర్భంగా ఫీల్డింగ్‌చేస్తూ గాయపడ్డాడు. ముందుగా అనుకున్న దానికంటే గాయం తీవ్రత ఎక్కువ ఉండటంతో తప్పనిసరిపరిస్థితుల్లో షా జట్టునుంచి తప్పుకున్నాడు. నార్తాంప్టన్ యాజమాన్యం షాను అయిష్టంగాజట్టునుంచి విడుదలచేసింద. ఇ జట్టు అధికారిక ట్విట్టర్‌లో ఈ అంశం వెల్లడించింది. రాయల్ లండన్ వన్డేకప్ తదుపరిమ్యాచ్‌లకు పృథ్వీషా అందుబాటులో ఉండడు. డర్హమ్‌తోమ్యాచ్ సందర్భంగా ఫీల్డింగ్‌చేస్తూ షా గాయపడ్డాడు. టోర్నీలో లీడింగ్‌రన్‌స్కోరర్ నాలుగు మ్యాచ్‌ల్లో డబుల్‌సెంచరీ, మరో సెంచరీ సాయంతో 429 పరుగులుచేసాడు. ఆయినా జట్టులోలేకపోవడం ఎంతో లోటు. స్కాన్‌రిపోర్టుల్లో షాగాయం చాలా తీవ్రమైనదని తెలిసింద. ఇత్వరలో లండన్‌లో బిసిసిఐ ఆధ్వర్యంలోని స్పెషలిస్టు డాక్టర్‌ను కలుసుకుంటారు. తక్కువ వ్యవధిలో షా నార్తంప్టన్‌షైర్‌పై తీవ్ర ప్రభావంచూపించాడని జట్టుకోచ్‌జాన్ సాడ్లర్ ట్వీట్‌చేసాడు.

# టిసిఎస్ 'తేజస్'కు రూ.7,492 కోట్ల ఆర్డర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** దేశంలో టెలికం రంగం శరవేగంగా విస్తరిస్తోంది. ఈ క్రమంలో నూతన 5జి సాంకేతికతను కంపెనీలు అన్ని నగరాలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నా యి. వీటితో పోటీ పడేందుకు ప్రభుత్వ యాజమాన్యం లోని బిఎస్ఎన్ఎల్ కూడా తన సాంకేతిక పరివర్తనను ప్రారంభించింది. ఈ క్రమం లో నూతన 4జి, 5జి సాంకేతికతతో కొత్త జవసత్వాలు పొందేందుకు బాధ్యతలను టాటాలకు చెందిన టిసిఎస్‌కు అప్పగించింది. అయితే తాజాగా టిసిఎస్ ఇందుకు అవసర మైన టెలికాం పరికరాలకు సంబంధించిన రూ.7,492 కోట్ల విలువైన ఆర్డర్‌ను తేజస్ నెట్‌వర్క్స్ కంపెనీకి అప్పగించింది. దీంతో కంపెనీ షేర్లు బుధవారం మార్కెట్లో రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయి. టిసిఎస్, తేజస్ నెట్‌వర్క్స్ కంపెనీలు రెండూ టాటాగ్రూప్‌కు చెందినవే. తేజస్ నెట్‌వర్క్స్ అనేది టాటాగ్రూప్‌లోని వైర్‌లెస్ నెట్‌వర్కింగ్ ఉత్పత్తులను డిజైన్ చేసి తయారు చేస్తున్న విభాగం. టిసిఎస్‌తో బిఎస్ఎన్ఎల్ పాన్- ఇండియా 4జి/ 5జి నెట్ వర్క్ కోసం దాని రేడియో యాక్సెస్ నెట్‌వర్క్ (ఆర్ఎఎన్) పరికరా ల సరఫరా, మద్దతు మరియు నిర్వహణ సేవలకోసం మాస్టర్ కాంట్రాక్ట్‌ను అమలుచేసినట్లు తేజస్‌తెలిపింది. ఆర్డర్‌లో భాగం గా 2023-2024 కేలండర్‌సంవత్సరాల్లో తేజస్ 1,00,000 సైట్‌లకు పరికరాలను సరఫరా చేయనుందని తెలుస్తోంది. అత్యాధునిక 4జి/5జి ఆర్ఎఎన్ ఉత్పత్తులను దాదాపు 18 నెలల పాటు బిఎస్ఎన్ఎల్ కఠినమైన ఫీల్డ్ టెస్టింగ్‌లకు గురి చేసిందని తేజస్ నెట్‌వర్క్స్ యొక్క సిటిఏ వెల్లడించారు. తేజస్ నెట్ వర్క్స్ 75 దేశాల్లో టెలి కమ్యూనికేషన్ సర్వీస్ ప్రొవైడర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు, యుటిలిటీస్, డిఫెన్స్ అండ్ ప్రభుత్వ సంస్థల కోసం వైర్‌లెస్, వైర్‌లెస్ నెట్ వర్కింగ్ ఉత్ప త్తులను తయారుచేస్తుంది. టాటా గ్రూప్‌లో భాగమైన తేజస్ మెజారిటీ వాటాదారు టాటాసన్స్ అనుబంధ సంస్థ అయిన పనాటోన్ ఫిన్ వెస్ట్ కలిగి ఉంది.

# ఐపిఒల లిస్టింగ్ రూల్స్ మార్చిన సెబి

**ముంబై, ఆగస్టు 16:** స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి ఇటీవల ఐపిఒల లిస్టింగ్ టైమ్‌లైన్‌ను ఇప్పటికే ఉన్న టిప్లస్6 రోజుల నుంచి టిప్లస్3 రోజులకు తగ్గించి నట్లు ప్రకటించింది. కొత్తగా తీసుకొస్తున్న ఈ మార్పులు డిసెంబరు 2023 నుంచి అమల్లోకి వస్తున్నాయి. వీటిప్రకారం ఇకపై ఐపిఒ ఇష్యూ ముగింపు తేదీ నుంచి 3 రోజుల తర్వాత ఐపిఒలు తప్పనిసరిగా స్టాక్ ఎక్చేంజీల్లో జాబితా చేయబడాల్సి ఉంటుంది.

అంటే తక్కు వ సమయంలోనే షేర్లు ట్రేడింగ్ కోసం అందు బాటులోకి వస్తాయి. మార్కెట్ పార్టిసిపెంట్లతో విస్తృతమైన సంప్రదింపుల పర్యవసానంగా, పైన పేర్కొన్న సబ్జెక్ట్‌పై సంప్రదింపు పత్రానికి అనుగుణంగా అందిన ప్రజల స్పందనను పరి గణలోకి తీసుకున్నాకనే నిర్ణయం తీసుకున్నట్లు సెబి వెల్లడించింది. దీనికి అనుగుణంగానే పబ్లిక్ ఇష్యూ ముగిసిన తర్వాత పేర్కొన్న సెక్యూరిటీల లిస్టింగ్‌కు పట్టే సమయాన్ని మూడు రోజుల కు తగ్గించాలని నిర్ణయించినట్లు సెబి స్పష్టం చేసింది. దీనిని టిప్లస్3 రోజులు అని అంటా రు. ఇందులో 'టి' అనేది ఇష్యూ ముగింపు తేదీ. కొత్త నియమాలు సెప్టెంబర్ 1, 2023న లేదా ఆ తర్వాత తెరవబడే పబ్లిక్ ఇష్యూలకు స్వచ్ఛంద ప్రాతిపదికన వర్తిస్తాయి. అలాగే డిసెంబర్ 1, 2023న లేదా ఆ తర్వాత తెరవ బడే పబ్లిక్ ఇష్యూలకు స్వచ్ఛంద ప్రాతిపదికన వర్తిస్తాయి. అలాగే డిసెంబర్ 1, 2023న లేదా ఆ తర్వాత తెరవబడే పబ్లిక్ ఇష్యూలకు నిబంధన తప్పక వర్తిస్తుందని సెబి తన ప్రక టనలో స్పష్టంగా వెల్లడించింది. దీనికి ముందు ట్రేడింగ్ సెటిల్‌మెంట్ సమయం తగ్గింపు, ఆప్షన్స్ ఎక్స్‌పెయిరీ రోజుల్లో మార్పులు, కొత్తగా ఏఐ వినియోగం వంటి నూతన మార్పులతో పెట్టుబడిదారుల సంరక్షణపై సెబి అధిక దృష్టిని కేంద్రీకరించింది.

# పాక్‌లో పెట్రోల్‌పై రూ.17.50, డీజిల్ రూ.20 పెంపు

**ఇస్లామాబాద్, ఆగస్టు 16:** ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయిన పాక్ కష్టాలు తగ్గక పోవడంతో దేశ ప్రజలపై మరోసారి ద్రవ్యోల్బణం బాంబు పేల్చింది. షాబాజ్ షరీఫ్ ప్రభుత్వ పదవీకాలం పూర్తయిన తర్వా త, సోమవారం ఆపద్ధర్మ ప్రధానిగా అన్వర్-ఉల్- హక్ కాకర్ నియమితులయ్యారు. అయితే ఆయన మొదటి నిర్ణయం దేశ ప్రజలపై భారాన్ని పెంచేసింది. దీంతో అకస్మాత్తుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి సరి కొత్త రికార్డుస్థాయికి చేరుకున్నాయి. ప్రస్తుతం పాకిస్థాన్ లో లీటరుపై రూ.17.50 రేటు పెరిగిన తర్వాత రూ.290.45కి చేరుకుంది. ఇదే క్రమంలో హైస్పీడ్ డీజిల్ ధర రూ.20 పెరిగి రూ.293.40కి చేరుకుంది. పెరిగిన కొత్త ఇంధన ధరలు 16 ఆగస్టు నుంచి అమల్లోకి వచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్లో పెరిగిన రేట్లు దీనికి కారణంగా వెల్లడించింది. కేవలం 15 రోజుల్లోనే పాకిస్థాన్‌లో చమురు ధరలు లీటరుకు దాదాపు రూ.40 మేర పెరిగాయి. ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న ద్రవ్యోల్బణం పాకిస్థాన్‌లో మాత్రం ఆర్థిక విధ్వం సాన్ని కొన సాగి స్తోంది. దాయాది దేశంలో ద్రవ్యోల్బణం జూన్ నెలలో 29.4 శాతం నుంచి స్వల్పంగా తగ్గి, జులై నెలలో 28.3 శాతంగా నమోదైంది. దీనికి ముందు మే నెలలో అత్యధికం గా రికార్డుస్థాయిలో 38శాతానికి ద్రవ్యోల్బణం ఎగబాకింది. ఇలాంటి పరిస్థితుల్లో రాత్రికిరాత్రే ఇంధనధరలను పెంచు తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంపై సగటు పాకిస్థానీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనవరి 1, 2023 నుంచి ఇప్పటివరకు పెట్రోల్ ధర రూ.75.65 పెరిగింది.

# ఐసిసి ర్యాంకుల్లో సూర్యభాయ్ టాప్‌గేర్!



**ముంబయి:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి విడుదలచేసిన ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు చెలరేగిపోయారు. ఎప్పటిలాగే సూర్యకుమార్‌యాదవ్907 పాయింట్లతో టి20ల్లో తన అగ్రస్థానం నిలబెట్టు కున్నాడు. యువబ్యాటర్ శుభ్‌మన్‌గిల్ ఏకంగా 43స్థానాలు మెరుగుపడి 25వ ర్యాంక్‌లో నిలిచాడు. టాప్10లో సూర్యకుమార్ మినహా మరే భారత క్రికెటర్‌కు చోటు దక్కలేదు. రెండోర్యాంక్‌లో ఉన్న మహ్మద్‌రిజ్వాన్ 811కకు సూర్యకుమార్‌పాయింట్ల వ్యత్యాసంభారీగానే ఉంది. విండీస్ పర్యటనలో అంతర్జాతీయ కెరీర్‌నుప్రారంభించిన తిలక్‌వర్మ 509పాయింట్లతో 46వ స్థానంలోఉన్నాడు. యశస్విజైస్వాల్ 395 పాయింట్లతో 88వ ర్యాంక్‌సాధించారు. ఇక బౌలింగ్‌లో మాత్రం తొలిపదిమందిలో టీమిండియా బౌలర్లులేరు. ఆల్‌రౌండర్ జాబితాలో హార్దిక్ పాండ్య 250 పాయింట్లతో రెండోస్థానంలో ఉన్నాడు. ఇక వన్డేఫార్మాట్‌లోశుభ్‌మన్‌గిల్ 743 పాయింట్లు, ఐదోస్థానంలో ఉన్నాడు. కోహ్లీ 705 పాయింట్లతోతొమ్మిదోస్థానంలో ఉన్నాడు. వన్డే బౌలర్ల జాబితాలో మహ్మద్‌సిరాజ్ 670 పాయింట్లతో నాలుగోస్థానం, కుల్దీప్‌యాదవ్ 622 పాయింట్లతో పదోస్థానంలో కొనసాగారు.
వెస్టిండీస్‌తో టి20 సిరీస్ ఓడినప్పటికీ భారత్‌కు ర్యాంక్‌మాత్రం మారలేదు. 264 రేటింగ్‌పాయింట్లు లభించాయి. ప్రస్తుతం భారత్ అగ్రస్థానంలోనే ఉంది. అయితే ఇంగ్లండ్ 259 పాయింట్లనుంచి గట్టిపోటీ ఉంది. కివీస్‌తో జరిగే టి20 సిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేస్తే స్థానాలు మారతాయి. వన్డేల్లో మాత్రం భారత్ 113 పాయింట్లతోమూడోస్థానంలో ఉంది. అగ్రస్థానంలో ఆస్ట్రేలియా 118, పాకిస్థాన్ 116 తొలిరెండుస్థానాల్లో కొనసాగాయి.

# బిగ్‌మాన్ ఈజ్ బ్యాక్

## జట్టులోకి బెన్‌స్టోక్స్ రీ ఎంట్రీ



**లండన్:** వన్డేక్రికెట్‌కు గత ఏడాది జులైలో గుడ్‌బై చెప్పిన జట్టు స్టార్ ప్లేయర్ బెన్‌స్టోక్స్ మళ్లీ జట్టులోకి వచ్చాడు. వరుసగా స్టోక్స్‌తో చర్చలుజరిపి న్యూజిలాండ్‌తోజరిగే వన్డే సిరీస్‌లో ఆడేందుకు అంగీకరింపచేసింది. దీనితో ఈఏడాది అక్టోబరు 5నుంచి భారత్ వేదికగా జరిగే వన్డేవరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్ తరపున ఈ లెఫ్ట్‌హ్యాండర్ కనిపిస్తాడు. స్టార్ ఆల్‌రౌండర్‌గా కొనసాగుతున్న బెన్‌స్టోక్స్ తన రిటైర్మెంట్‌నిర్ణయాన్ని వెనక్కితీసుకున్నాడు. టెస్టు కెప్టెన్ అయ్యాక ఆ ఫార్మాట్‌పై ఎక్కువ ఫోకస్ పెట్టేందుకు వన్డేలకు తగ ఏడాది స్టోక్స్ రిటైర్మెంట్‌ప్రకటించాడు. అనుకున్నట్లుగానే కోచ్‌బ్రెండన్ మెక్‌కల్లమ్‌తోకలిసి బజ్‌బాల్ ఆటను టెస్టుల్లో పరిచయంచేసి మంచి ఫలితాలే సాధిస్తున్నాడు. కానీ వచ్చే ఏడాదిజనవరివరకూ ఇంగ్లండ్‌క్రికెట్‌జట్టుకు టెస్టుమ్యాచ్‌లు లేవు. అంతేకాకుండా 50 రోజుల్లో భారత్ వన్డే వరల్డ్‌కప్‌ప్రారంభం అవుతుంది. ఇంగ్లండ్ మేనేజ్‌మెంట్ విజ్ఞప్తిమేరకు వన్డేక్రికెట్ ఆడేందుకు స్టోక్స్ అంగీకరించాడు. భారత్‌లోజరిగే వన్డేవరల్డ్‌కప్‌లో కూడా ఆడతానని అన్నాడు. బిగ్‌మాన్ ఈజ్ బ్యాక్ అంటూ స్టోక్స్ ఫోటోను జతచేసి ఈసిబి ట్వీట్‌చేసింది. ఈనెల 30నుంచి న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌ప్రారంభం అవుతుంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.